


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## 800 కిలోమీటర్లు..





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

లోకేష్ యువగళం లో సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్నాడు. కార్యకర్తలు కూడా మీ గ్రామంలో మనం చేసిన పనిపై సెల్ఫీ ఛాలెంజ్ విసరండి. జగన్ కు ట్యాగ్ చేయండి. సమస్యలపైనా సెల్ఫీ ఛాలెంజ్ తో ప్రశ్నించండి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ప్రజా తిరుగుబాటుతో కదులుతున్న వైసీపీ పునాదులు

**వైసీపీ వ్యతిరేకఓటు ఏకీకృతం అయ్యే అవకాశం**

**టిడిపి పట్ల పెరుగుతున్న సానుకూలత**

**తటస్థ వర్గాల్లో స్పష్టమైన మార్పు**

**చంద్రబాబు పర్యటనలు, లోకేష్ పాదయాత్ర ప్రధాన కారణం**

**1983 ఎన్నికల నాటి పరిస్థితులు పునరావృతం**

ఎన్నికలలో రాజకీయ పార్టీల గెలుపోటములు సహజం. అయితే రానున్న ఎన్నికలలో అధికార పార్టీ ఓటమితో పాటు ఆ పార్టీ పునాదులే కదులుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ప్రబలినప్పుడు మార్పు రావటం సహజం. అయితే ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే ప్రజలలో వచ్చింది మార్పు కాదు. తిరుగుబాటు అన్న విషయం స్పష్టమవుతోంది. మార్పు అనేది కొన్ని వర్గాలకే పరిమితం అవుతుంది. ఎన్నికల వ్యూహాలతో మార్పు ను ప్రభావితం చేసే అవకాశాలు ఉంటాయి. అయితే నిర్బంధాలు, అణచివేతలు వంటి విధానాలు తిరుగుబాటు కు కారణమవుతాయి. ఈ తిరుగుబాటు కులాలు, మతాలు, వర్గాలు, అసంతృప్తులు, అసమ్మతులు, అన్నింటికీ అతీతంగా వుంటుంది. ప్రభుత్వాన్ని గద్దె దింపటం ఒక్కటే తిరుగుబాటు లక్ష్యంగా వుంటుంది. మార్పు సందర్భంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయి తిరిగి అధికార పార్టీ కే లబ్ధిపొందే అవకాశాలుంటాయి. కానీ తిరుగుబాటు లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనేది పార్టీలకు అతీతంగా ఏకీకృతం అవుతుంది. అధికార పార్టీకి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్ష పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపుతారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ విధమైన తిరుగుబాటు సంకేతాలు గోచరిస్తున్నాయి. లక్షల కోట్లు అప్పుల భారం మోపుతున్నప్పటికీ. మచ్చుకి ఒక్కటి కూడా అభివృద్ధి కార్యక్రమం లేకపోవటం, అడ్డూ ఆపూ లేకుండా పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, విద్యుత్, బస్ చార్జీలు, పెట్రోలు, ధరలు వంటివి సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం జీవనాన్ని దుర్భరం చేశాయి. దీనికి తోడు సంక్షేమ పథకాల డొల్లతనం ఇప్పుడిప్పుడే ప్రజలకు అవగతం అవుతోంది. బిసి,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు టిడిపి హయాంలో వివిధ కార్పొరేషన్ ల ద్వారా అందిన ఆర్థిక చేయూతకు, వైసీపీ ప్రభుత్వం తిలోదకాలు



ఇచ్చింది. నిధులు, విధులు లేని కార్పొరేషన్ ల పేరుతో ప్రభుత్వం తమను మభ్య పెడుతున్నదన్న వాస్తవాన్ని వివిధ వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పన లేకపోవటంతో

11లో

# నియోజకవర్గాల్లో బిసి రెసిడెన్షియల్ కాలేజీలు

- నారా లోకేష్ వెల్లడి



- ప్రభుత్వ ఖర్చుతో బిసిలకు న్యాయ సహాయం
- బిసి సంక్షేమంపై చర్చకు రావాలంటూ సవాల్
- డమ్మీ కార్పొరేషన్‌లతో బిసిలను మోసం చేసిన జగన్
- మద్యం వ్యాపారం కోసమే గీతకార్మికులకు వేధింపులు
- బిసి ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాల వారీగా బిసిలకు రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఉరవకొండ నియోజకవర్గం కమ్మూరు లో బిసి సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గ ప్రతినిధులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామన్నారు. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు సైతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం బిసిలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నదని, ఇప్పటివరకు 26వేల మందిపై అక్రమకేసులు పెట్టారని ఆరోపించారు. ఏ ప్రభుత్వ హయాంలో బిసిలకు మేలు జరిగిందనే విషయంపై చర్చకు రావాలని బిసి సంక్షేమ శాఖామంత్రి కి లోకేష్ సవాల్ విసిరారు. టిడిపి తోనే బిసిలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది అని చెప్పారు. పలు కార్పొరేషన్‌ల ద్వారా బిసిలను ఆదుకున్నామని చెప్పారు. టిడిపి హయాంలో బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని తగ్గించింది అని ధ్వజమెత్తారు. జగన్ కు బిసిలు అంటే ప్రేమ లేదు అందుకే డమ్మీ కార్పొరేషన్‌లు పెట్టి నిధులు, విధులు లేకుండా చేశారని విమర్శించారు. పేదరిక నిర్మూలన చేయటమే టిడిపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. టిడిపి

11లో




డోంట్ వర్రీ సార్, మన పేపర్లో అంతా బాగుందని, ఆయన తెగ మెచ్చుకున్నాడని రాసేద్దాము!

## కాలు బెణికిందంటూ జగన్ డ్రామాలు: అచ్చెన్నాయుడు



8



## ఏం ఒరగబెట్టాడని జగన్‌ని నమ్మాలి: వర్ల రామయ్య

3

# కరవునేలపై చంద్రబాబు ఆకుపచ్చని సంతకం

**ఉరవకొండ నియోజకవర్గంలో మెగా డ్రిప్ పథకానికి రూ.890 కోట్లు**

**మెగా డ్రిప్ పథకంతో 50 వేల ఎకరాలకి సాగునీరు వసతి**

**టిడిపి వ్యవసాయాన్ని పండగ చేస్తే.. వైసీపీ రైతుల్లేని రాజ్యం చేసింది**



అనంతపురం జిల్లాలో వర్షపాతం దేశంలోనే అతి తక్కువ. కరవునేలలో తాగునీటికీ ఇబ్బందులే. దీన్ని దృష్టిలో ఉంచుకునే వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

11లో

# ఉరవకొండలో విజయవంతంగా సాగిన పాదయాత్ర

**మండుటెండల్లోనూ అడుగడుగునా జన నీరాజనం - శింగనమల శివార్లలో యువనేతకు ఘనస్వాగతం**



అరాచకపాలనను అంతమొందిచడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 62వరోజు (గురువారం) ఉరవకొండ నియోజకవర్గంలో విజయవంతంగా సాగింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా జనం పెద్దఎత్తున యువనేతను అనుసరించారు. ప్రజలు అడుగడుగునా యువనేతకు జేజేలు పలుకుతూ యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. దారిపొడవునా మహిళలు హారతులతో నీరాజనాలు పట్టారు. సంగమేష్ కాలనీలో



యువతీయువకులు గజమాలలతో యువనేతను ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కూడేరు సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని సందర్శించిన యువనేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గమధ్యంలో అరవకూరు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేతకు విన్నవించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి ముందుకు సాగారు. కమ్మూరు భోజన విరామస్థలంలో యువనేత సమావేశమై వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. భోజన విరామానంతరం తిరిగి ప్రారంభమైన పాదయాత్ర కోటంక వద్ద శింగనమల నియోజకవర్గంలో ప్రవేశించింది. శింగనమల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున యువనేతకు ఎదురేగి



ఘనస్వాగతం పలికారు. యువనేతను చూడగానే ఆనందంతో కేరింతలు కొడుతూ పూలవర్షం కురిపించారు. బాణసందా మోతలు, డప్పు శబ్ధాలతో కోటంక హెరెత్తింది. శింగనమలలో పదో తేదీ వరకు యువనేత లోకేష్ పాదయాత్ర కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం శింగనమల నియోజకవర్గం గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు. 8వతేదీన శింగనమల నియోజకవర్గం జంబులదిన్నెలో రైతులతో భారీ సదస్సు



నిర్వహించనున్నారు.

**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన సమస్యలు:**

**డీజిల్ రేట్లు, టాక్సులు పెనుభారంగా మారాయి**
**-బండి భరత్, కుర్రకోడు, కూడురు మండలం.**

నేను సొంతగా బొలేరో నడుపుకుంటా. బళ్లారికి శనక్కాయలు తోలుతుంటాను. భార్య, కూతురు ఉన్నారు. గత నాలుగేళ్లుగా ఏ పథకాలు రావడం లేదు, రేషన్ కార్డు కూడా పీకేశారు. ఇక్కడ డీజిల్ ధర లీటరుకు 10రూపాయలు అధికంగా ఉండటంతో కర్నాటక



రాష్ట్రానికి వెళ్లినపుడు ఆయిల్ కొట్టిస్తుంటాను. గతంలో 3నెలలకు రూ.700 ఉన్న ట్యాక్స్ ప్రస్తుతం 1100 అయింది. సమయానికి డబ్బుల్లేక ట్యాక్స్ కట్టకపోతే ఆర్ టిఓ ఆఫీసునుంచి ఫోన్లు చేసి వేధిస్తున్నారు. డీజిల్, ట్యాక్సులు భారీగా పెరిగాయి గానీ, కిరాయిలు మాత్రం పెరగలేదు. చాలీచాలని ఆదాయంతో బతుకుబండి లాగడం కష్టంగా ఉంది.

**లేనిపొలం ఉందంటూ పెన్షన్ పీకేశారు**
**-మురసోలు రామచంద్రయ్య, కమ్మూరు**



నాకు 80సంవత్సరాలు. ఇప్పుడు సేద్యం చేసే ఓపికలేదు. ఆముదాల్లాంటివి తప్ప ఎటువంటి పంటలు పండే అవకాశం లేకపోవడంతో 5ఎకరాలకు కలిపి కౌలుకి ఇస్తే రూ.10వేలు ఇస్తారు. నిరుడు జారిపడి కాలువిరిగితే



రూ.40వేలు ఖర్చయింది. ఆరోగ్యశ్రీ రాలేదు. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. వారి బతుకు దెరువు వారిది. మా ముసల్ది ఓపికున్నపుడు కూలీకి వెళ్లి తెచ్చే నాలుగు రాళ్లతో బతుకుతున్నాం. మాబోటి వారికి పెన్షన్ తీసేసిన జగన్ కు మా ఉసురు తగలకపోదు.

**టిడిపి వాళ్లమని కరెంటు స్థంబాలు వేయలేదు**
**-ఓబన్న, సతీష్, లోకేష్, నారాయణపురం**

మేం నారాయణపురంలో ఎస్సీ కాలనీకి చెందిన దళితులం. మేము సుమారు 100 కుటుంబాలు ఉండగా,



మాకు ప్రభుత్వం నుంచి ఏ పథకాలు ఇవ్వడ లేదు. అడిగితే టిడిపి సానుభూతిపరులైనందున ఇవ్వమని తెగేసి చెబుతున్నారు. గతంలో గాలిమరల వద్ద గార్డులుగా పనిచేస్తే నెలకు రూ.7వేలు ఇచ్చేవారు. వైసిపి వచ్చాక ఆ ఉద్యోగాలు కూడా పీకివేయడంతో కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఎస్సీ కాలనీలో మేము నివసించే 4వీధులకు కనీసం రోడ్లు, కరెంటు స్తంభాలు వేయడం లేదు. మేము వైరు కొనుక్కొని దూరం నుంచి కరెంటు తీసుకున్నాం. మాకు జగనన్న కాలనీలో ఎటువంటి స్థలాలు, ఇళ్లు ఇవ్వకుండా పక్కనబెట్టారు. పథకాల అమలులో కుల,మతాలు, పార్టీలు చూడమని జగన్ చెప్పిన మాటలు పేపర్లు, టివిలకే పరిమితం. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా ఇంకా మాపై రకరకాల సాకులతో వివక్ష చూపడం దారుణం.







# గుడివాడ పర్యటనపై పార్టీ నేతలతో చంద్రబాబు సమీక్ష

**ఈ నెల 12న మచిలీపట్నంలో
'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'
ఈ నెల 13న గుడివాడలో రోడ్ షో, సభ
ఈ నెల 14న గుడివాడలో అంబేద్కర్ జయంతి
నిమ్మకూరులో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు
ప్రారంభించనున్న చంద్రబాబు**



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. గుడివాడ, మచిలీపట్నంలో ఆయన రోడ్ షోలు, సభల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో, గుడివాడ పర్యటనపై పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, వెనిగండ్ల రాముతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని గుడివాడలో నిర్వహించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను నిమ్మకూరులో ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నెల 12న మచిలీపట్నంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రికి చంద్రబాబు నిమ్మకూరులో బస చేయనున్నారు. ఈ నెల 13న గుడివాడలో చంద్రబాబు రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు రాత్రికి చంద్రబాబు గుడివాడలోనే బస చేయనున్నారు. ఈ నెల 14న ఉదయం అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నారు.

# నియోజకవర్గాల్లో బిసి రెసిడెన్షియల్ కాలేజీలు

(మొదటిపేజి తరువాయి)



అధికారంలోకి రాగానే దామాషా ప్రకారం బిసి ఉపకులాలకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. టీడిపి హయాంలో లో ఈడిగ కులస్తులను ప్రోత్సహించినట్టు చెప్పారు. జగన్ తన మద్యం వ్యాపారం కోసం కల్లు గీత కార్మికులను వేధిస్తున్నాడని ఆరోపించారు. ఆదరణ పథకం ద్వారా బిసిలకు పనిముట్లు అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వం చనిపోయిన లేదా గాయపడిన ఒక్క కల్లుగీత కార్మికుడినీ ఆదుకోలేదని విమర్శించారు. అధికారంలోకి రాగానే చంద్రన్న బీమా ను మరింత పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీడిపి అధికారంలోకి రాగానే ఫీజు రీ యింబర్స్మెంట్ పథకం, విదేశీ విద్యా పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. వన్ టైం సెటిల్మెంట్ తో రీ యింబర్స్మెంట్ బకాయిలు అన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యాదీవెన, వసతి దీవెన ల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జగన్ బటన్ నొక్కినా తల్లిదండ్రుల ఖాతాలలో డబ్బులు పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై వత్తిడి తీసుకు వస్తున్నారన్నారు.



**ముఖ్యమంత్రి గారూ, గతంలో తిరుపతిలో వేదిక పైన మీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని నిలబెట్టి, మంత్రులు కాలు మీద కాలు వేసుకుని కూర్చున్నారు. ఈ రోజు పల్నాడు జిల్లాలో సాక్షాత్తు మీరు ఉన్న సభలో అందరూ కూర్చొని ఉండగా, జిల్లా కలెక్టర్ నిలబడటం, మీ దళితుల స్థానం ఇదీ చెప్పినట్టు ఉంది గదూ?
వర్ల రామయ్య**

# కరవునేలపై చంద్రబాబు ఆకుపచ్చని సంతకం



(మొదటిపేజి తరువాయి)

వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఉరవకొండ నియోజకవర్గంలో పచ్చని పంట పొలాలను చూపిస్తూ లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టిడిపి హయాంలో పంటకుంటలు తవ్వించి, చెక్ డ్యాములు నిర్మించి దేశంలోనే అనంతపురానికి మొదటిస్థానంలో నిలిపామన్నారు. భూగర్భజలాలు పెరిగాయి. డ్రిప్ పరికరాలు సబ్సిడీపై అందించునట్టు చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకుని రైతులు బంగారు పంటలు పండించారంటూ అభినందించారు. అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర సాగుతుండగా, కూడేరు వద్ద మండువేసవిలో కనిపించిన ఈ పచ్చని పంటలు టిడిపి ప్రభుత్వం రైతులకు చేసిన మేలుకు పచ్చని సాక్ష్యం అని పేర్కొన్నారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలో రూ.890 కోట్లతో మంజూరు చేసిన మెగా డ్రిప్ పథకంతో 50 వేల ఎకరాలు సాగవుతున్నాయన్నారు. ఇదీ తెలుగుదేశం ముందుచూపు. ఇదీ వ్యవసాయాన్ని పండగ చేసిన చంద్రబాబు పాలన అని లోకేష్ పేర్కొన్నారు . వ్యవసాయానికి సాయం అయ్యే ఒక్క మంచి పనీ చేయని జగన్ రెడ్డి, రైతుల మోటార్లకి మీటర్లు మాత్రం ఉరితాళ్లలా బిగిస్తున్నారని విమర్శించారు. రైతు రాజ్యం తెస్తానని, రైతుల్లేని రాజ్యం చేస్తున్నారు వైసీపీ పాలకులు అంటూ ధ్వజమెత్తారు.

## సచివాలయ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ**

గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని, వారి బకాయిల వెంటనే చెల్లించాలని టీడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కోరారు.

**లేఖలో అంశాలు:-**

● గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది క్రమబద్ధీకరణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ● సచివాలయ సిబ్బందికి 2021 అక్టోబర్ ప్రొబేషన్ పూర్తయింది. 2022 జూన్ నుంచి రెగ్యులరైజేషన్ జరిగింది. ● రాష్ట్ర ప్రభుత్వం వారికి 2021 అక్టోబరు నుంచి పే స్కేల్‌ను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పింది. అయితే ఆ బకాయిలకు మాత్రం చెల్లించలేదు. ● మరోవైపు గ్రామ/వార్డు సచివాలయాలలో ఇంకా దాదాపు 40,000 మంది ఉద్యోగుల క్రమబద్ధీకరణ పెండింగ్ లో ఉంది. ● ఇది ఉద్యోగుల మధ్య అసమానతలను సృష్టిస్తోంది. ● సచివాలయ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లింకపోవడం....కొందరికి క్రమబద్ధీకరణ చేయకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. ● గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని తక్షణమే క్రమబద్ధీకరించాలి. ● క్రమబద్ధీకరించబడిన సిబ్బందికి పెండింగ్ బకాయిలు ఆలస్యం చేయకుండా విడుదల చేయాలి. ● గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్, ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ కింద గ్రామ/వార్డు సెక్రటేరియట్ సిబ్బంది నుండి మినహాయించబడిన మొత్తాలను వెంటనే సంబంధిత ఖాతా హెడ్‌లలో జమ చేయాలి.

# ప్రజా తిరుగుబాటుతో కదులుతున్న వైసిపి పునాదులు

(మొదటిపేజి తరువాయి)

పాటు గంజాయి వంటి మాదకద్రవ్యాలు కు యువత బానిసలు అవుతుండటం వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. వారి భవిష్యత్ అంధకారం అయిందని వారంతా లోలోన మధనపడుతున్నారు. దేశంలో ఎక్కడా. లేని విధంగా రైతులపై తలసరి అప్పుల భారంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచింది. వీటన్నింటికీ తోడు ప్రభుత్వ విధానాలు, అధికార పార్టీ నాయకుల అరాచకాలతో సామాన్య ప్రజానీకం నిత్యనరకం అనుభవిస్తోంది. ప్రశ్నించే వారిపై కేసుకు, దాడులు, దౌర్జన్యాలు వంటి ఘటనలు అధికార పార్టీ నియంతృత్వ, నిరంకుశ వైఖరికి దర్పణం పడుతున్నాయి. ఈ విధమైన పరిణామాల నేపథ్యంలోనే ప్రజల్లో రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా తిరుగుబాటు తత్వం తలెత్తింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్న కసి, పట్టుదల అన్నివర్గాల ప్రజలలో కానవస్తోంది.

అదే సమయంలో అధికార పార్టీలోనూ అసమ్మతి కుంపట్లు రాజుకున్నాయి. నాలుగేళ్ల పాటు ఓర్పు, సహనంతో అన్నింటినీ భరించిన కొంతమంది వైసీపీ నాయకులు ఇప్పుడిప్పుడే గళం విప్పసాగారు. ప్రజలలో వచ్చిన తిరుగుబాటు కు అనుగుణంగా పలువురు వైసీపీ సభ్యులు సొంత పార్టీపైనే ధ్వజమెత్తసాగారు. వైసీపీ కి పెట్టని కోటలా వున్న నెల్లూరు జిల్లాలోనే ఆ పార్టీ పునాదులు కదులుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఆ జిల్లాలో ఏకంగా ముగ్గురు ఎమ్మెల్యే లు సొంతపార్టీ పైనే తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. వారంతా అధికార పార్టీ అధినేత సామాజిక వర్గానికి చెందిన వారే కావటం విశేషం. ఆదేవిధంగా గుంటూరు జిల్లాలో మరో దళిత మహిళా ఎమ్మెల్యే వైసీపీపై రోజుకొక అస్త్రాన్ని సంధిస్తున్నారు.

ఈ నలుగురు ఎమ్మెల్యే లను వైసీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయినప్పటికీ ఆ ఎమ్మెల్యే లు ఎవరూ సస్పెన్షన్ ను ఖాతరు చేస్తున్న సూచనలు కానరావడం లేదు.మరికొంత ఎమ్మెల్యే లు వారి బాటనే పయనించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒకపక్క ప్రజల్లో, మరోపక్క సొంత పార్టీ ఎమ్మెల్యే లలో తిరుగుబాటు తత్వం ప్రబలుతుండటం అధికార పార్టీని ఆత్మరక్షణలో పడవేసింది. ఈ పరిస్థితి మొత్తం రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా మారుతుంది. అంతేగాక టీడిపి అధికారంలోకి రావలసిన అనివార్య స్థితిని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రధానంగా తటస్థ వర్గాలు గుర్తించాయి. రాష్ట్ర, భావితరాల భవిష్యత్ పరిరక్షణకు చంద్రబాబు నాయకత్వం అవసరమన్న భావన ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తమవుతోంది. టీడిపి అధినేత చంద్రబాబు నిర్విరామ పర్యటనల తో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర లు టీడిపి విజయయాత్రకు సంకేతాలుగా నిలిచాయి.

ఒకవైపు ప్రభుత్వ వ్యతిరేక ఓటు, మరోవైపు సానుకూల ఓటు ఏకకాలంలో పెరుగుతుండటం తెలుగుదేశం పార్టీకి రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తున్నాయి.అధికార పార్టీని గద్దె దింపాలన్న కసి, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలన్న పట్టుదల ఒకేసారి రాష్ట్ర ప్రజల్లో కానవస్తోంది. రానున్న ఎన్నికలలో 1983 ఎన్నికల నాటి పరిస్థితులు పునరావృతం కాగలవని అంచనా వేస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఆడబిడ్డల మానప్రాణాలు గాల్లోకలుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నందుకు వారు జగన్ ప్రభుత్వం. రుణమాఫీచేస్తానని డ్వాక్రామహిళలకు టోకరా. సంక్షేమపథకాల పేరుతో బడా మోసం.

- కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి

## మద్యం పెట్టుతున్న చిచ్చుతో మానవ సంబంధాలు ధ్వంసం : మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగ జగదీశ్వరరావు



2019 వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుందని, మానవ సంబంధాలు ధ్వంసం అవుతున్నాయని, అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తామన్న జగన్ మాటతప్పారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ మద్యాన్ని ఫైవ్ స్టార్ హెూటల్‌కి మాత్రమే పరిమితం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి మద్యాన్ని ప్రధాన ఆదాయంగా చేసుకొని 41 వేల కోట్లు పేదల రక్తాన్ని పిండి దోచుకున్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే, నేషనల్, ఇంటర్నేషనల్, మద్యం బ్రాండ్లు రద్దుచేసి, తన బినామీలు, వైసిపి నేతలకు చెందిన డిస్టలరీలలో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారని,మద్యం షాపుల్లోడిజిటల్ పేమెంట్స్ కి అనుమతి ఇవ్వకుండా నగదు లావాదేవీల్లో గోల్ మాల్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు వెళ్ళవలసిన ఆదాయం 28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కి మళ్ళీస్తున్నారని, దీనికి తోడు మద్యం డిస్టలరీల్ల్ కమీషన్ల రూపంలో మరో 13,500 కోట్లు మొత్తం వెరసి 41,500 కోట్లు అధికార దుర్వినియోగం చేస్తూ తాడేపల్లి ప్యాలెస్ కి చేరుతుందని నాగ జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో జూన్ 1వ తేదీ 2019 నుంచి మార్చి 2023 వరకు 94,240 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ప్రభుత్వ లెక్కల్లో చూపారని, కానీ వాస్తవంగా 1,22,000 కోట్లు విలువైన కలిగిన మద్యాన్ని అమ్మారని సూట్ కేస్ కంపెనీలు పెట్టిన మాదిరిగానే దొంగ లెక్కల వ్రాసి దోచు కుంటున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యం,సార, గంజాయి, హెరాయిన్, కొక్కేన్, వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆయన దుయ్యబట్టారు. 2019-2021 వరకు మూడేళ్లు మహిళలపై నేరాలకు సంబంధించి 52,587 కేసులు నమోదయ్యాయని,3,372 అత్యాచారాలు జరిగాయని పార్లమెంటు సాక్షిగా కేంద్రం ఇటీవల తెలిపిందని, తాడేపల్లి సీఎం ఇంటికి సమీపంలోనే గంజాయి మత్తులో ఒక ఉన్మాది అంధ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన వైసిపి ప్రభుత్వం కళ్లు తెరిచి చూడలేదని, బీహార్లో మద్యపాన నియంత్రణ చేసిన మరుసటి సంవత్సరములో గణాంకాలు పరిశీలిస్తే మహిళలపై అత్యాచారాలు రోడ్డు ప్రమాదాలు హత్యలు దోపిడీలు గత ఏడాది కంటే 16% తగ్గాయని కేంద్రం తెలిపిందని, వచ్చే ఎన్నికల్లో మద్య నిషేధం చేసి ఓటు అడిగే దమ్ము జగన్ రెడ్డికి ఉందా అని నాగ జగదీష్ సవాలు విసిరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి కర్రి మల్లేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## దళితుల కోసం మంత్రి అమర్నాథ్ ముసలి కన్నీరు : ఆరేటి మహేష్ బాబు విమర్శ



ఏపీలో దళితుల ఓట్లతో గద్దెనెక్కి దళితుల సంక్షేమ పథకాలను రద్దుచేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు దళితుల కోసం ముసలి కన్నీరు ఎందుకు కారుస్తున్నాడో అర్థం కావడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు ఒక ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. మీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దళితులు సంక్షేమ పథకాలను రద్దు చేస్తే ఏనాడైనా వాటి గురించి మాట్లాడారా, దళితులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుగుతుంటే ఏనాడైనా నోరు మెదిపావా, దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే ఏనాడైనా అయ్యో పాపం అన్నావా అని ఎద్దేవా చేశారు. ఏపీలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చితే ఏనాడైనా మాట్లాడావా అన్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీలో దళితులపై ఏ యు వి సి ప్రసాద్ రెడ్డి అరాచకా లు చేస్తుంటే ఒక్కసారైనా ప్రశ్నించావా అంటూ మండిపడ్డారు. కరోనా సమయ ములో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ని ప్రభుత్వం వేధింపు లకు గురిచేసి హత్య చేయలేదా, ఆనాడు ఏమైపోయావ్ మంత్రి అమర్ అని ప్రశ్నించారు. అరాచకాలకు దోపిడీకి గురైన ఎంతోమంది దళితుల మానప్రా ణాలు మీ ప్రభుత్వంలో హరించకపోయినప్పుడు ఏమిచేశారన్నారు. ఒక దళిత యువకుడ్ని చంపి మీ పార్టీ వైసీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేసినప్పుడు నోట్లో ఏం పెట్టుకున్నావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలకు పోటీ పరీక్షల శిక్షణ కోసం ఏర్పాటుచేసిన స్టడీ సర్కిళ్ళ ను అథఃపాతాళానికి తొక్కిన పార్టీ వైసీపీ కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక యూనివర్సిటీలలో మరియు ప్రభుత్వ విద్యా సంస్థలో ఎస్సీ ఎస్టీలను చదువుకోనివ్వకుండా రెగ్యులర్ సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లుగా మార్చిన దగాకోరు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం కాదా అని మీకు మీరే ప్రశ్నించుకోవాలన్నారు.గడచిన నాలుగు సంవత్సరాలలో ఎస్సీల సంక్షేమం కోసం ఒక్క లోన్ ఇచ్చారా అని అన్నారు. జీవో నెంబర్ 77 తెచ్చి దళితులను ఉన్నత విద్యకు దూరం చేసింది మీ ప్రభుత్వం కాదా అని అడిగారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన విదేశీ విద్యను, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాలను బొంద పెట్టింది మీ వైసీపీ పార్టీ కాదా అని దుయ్యబట్టారు. దళితుల సంక్షేమం గురించి దళితుల ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసిపి ప్రభుత్వానికి లేదు గుడివాడ అమర్‌కు అంతకన్నా లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై మరొకసారి అవాకులు చవాకులు పేలితే తగిన విధంగా బుద్ధి చెబుతామని అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏం ఒరగబెట్టాడని జగన్‌ని నమ్మాలి : వర్ల రామయ్య

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇంకా దింపుడుకళ్లం ఆశలు సన్నగిల్లలేదని, సజ్జల రామకృష్ణారెడ్డి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ నినాదాలు రాష్ట్రమంతా మారు మోగాలని చెప్పడం దింపుడుకళ్లం ఆశలుకాక ఏమిటని, జగనే రాష్ట్రానికి పట్టినదరిద్రం అని, ఏం ఒరగబెట్టాడని, ప్రజలంతా అనుకుంటున్నారనే నిజాన్ని పాలకులు అంగీకరించాల్సిందేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 52,540 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగినందుకు, 21,750 మంది నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడినందుకు, 3,200మంది రైతుల ఉసురు తీసినందుకు జగన్ ని నమ్మి, జగనన్నే మా భవిష్యత్ అనాలా అని ఎద్దేవా చేశారు. "ప్రజలు జగన్ పై ఎందుకు నమ్మకం పెట్టుకోవాలో సజ్జల చెప్పాలి. జగనన్నే మాభవిష్యత్ అని ఎందుకు జనం అనాలి అని ఆయన ప్రశ్నించారు.

4ఏళ్లపాలనలో 3,200మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునేలా చేసినందుకు జగన్ పై రైతులు నమ్మకం పెట్టుకోవాలా అని దుయ్యబట్టారు. ఇంకానమ్మి ఎంతమంది ప్రా ణాలు పోగొట్టుకోవాలన్నారు. 21,570



మంది నిరుద్యోగులు జగన్ ను నమ్మి బలవన్మరణాలకు పాల్పడ్డారు. జగన్ ను నమ్మబట్టే 52,540 మంది మహిళలపై అఘాయిత్యాలు, అకృత్యాలు జరిగాయి. ఇన్నిదారుణాలు జరిగాకకూడా మహిళలు జగనన్నే మా నమ్మకం అని ఏ ము ఖంపెట్టుకొని అంటారన్నారు. దళితులఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు వారికోసం అమలుచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని రద్దుచేశాడు. ఎన్నికలు సమీ పిస్తున్నాయని అంబేద్కర్ పేరుతీసేసి తనతండ్రి వైఎస్సార్ పేరుతో పథకాన్ని తూతూమంత్రంగా పునరుద్ధరించాడన్నారు. పథకం పేరుమార్చినందుకు, దళితులపై ఎస్సీఎస్టీకేసులుపెట్టి, వారి ని వేధిస్తున్నందుకు, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ రద్దుచేసినందుకు ఆయావర్గాలు జగన్ ను నమ్మా లా అని ప్రశ్నించారు. దళితవర్గాలు జగనే మా దరిద్రం అని ముక్తకంఠంతో నినదిస్తుంటే, జగన్ చెవికి ఎక్కడం లేదా అన్నారు. జగన్ రాష్ట్రంలో తనతండ్రి విగ్రహాలు పెట్టుకుంటూ, అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ వంటి వారి మహనీయుల విగ్రహాల్ని పెళ్లగిస్తున్నాడు. ఆ పనిచేసినందుకు దళితులు జగన్‌ను నమ్మాలా అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో పరిస్థితులు అగమ్యగోచరంగా ఉన్నాయని సాక్షాత్తూ ప్రధానే అంటుంటే, జగన్ ని ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులన్నీ అగమ్యగోచరంగా ఉన్నాయని సాక్షాత్తూ ప్రధానమంత్రే అంటుంటే ఏపీ ప్రజలు మాత్రం మానమ్మకం జగనన్నే అంటారా అని ప్రశ్నించారు. ప్రధాని అన్నమాటకు అర్థం జగనే మా దరిద్రం.

సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి ప్రజల్ని మోసగించడానికే కొత్త నినాదాలతో ప్రజల్నివంచించడానికి సిద్ధమయ్యారు. మాయామశ్చీంద్ర మాటలుచెప్పడం మాని జగన్, అతనిప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు మంచిపాలన అందించాలి." అని రామయ్య హితవు పలికారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> రాష్ట్రంలో గంజాయి,హెరాయిన్, ఇతర మత్తు పదార్థాలు విచ్చల విడిగా దొరుకుతున్నాయి. గంజాయి డ్రగ్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక డ్రగ్స్ మాఫియాగా మారింది.
>
> -బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

# జగన్ మద్యం దోపిడి 41వేల కోట్లు



భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మద్యం దోపిడీపై పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రకార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ 2019 ఎన్నికల ముందు తనపాదయాత్రలోతాను అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేధిస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి గతనాలుగేళ్లగా నాసిరక మద్యాన్ని సరఫరా చేస్తూ తనసొంత దుకాణాల ద్వారా అమ్ముతూ 41 వేల కోట్ల రూపాయలను అక్రమ సంపాదనతో దోపిడీ చేస్తూ ప్రజల ధన మాన ప్రాణాలను హరిస్తు న్నారని విమర్శించారు.రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక నేషనల్ ఇంటర్నేష నల్ మద్యం బ్రాండ్లను రద్దుచేసి తన బినామీల డిస్టలరీలో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేలకోట్ల దండుకున్నారని జగన్ మద్యం తాగిన వారి నాడీ వ్యవస్థ దెబ్బతిని అనారోగ్యా నికి గురై మానసిక గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మద్యంపై వచ్చే ఆదాయా న్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి బ్యాంకులలో మందుబాబులను తాకట్టు పెట్టారని విమర్శిం చారు. వీరవాసరం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ నాసిరకం మద్యంతో మహిళలు తాళిబొట్లు తెగుతున్నయేనందుకు సాక్ష్యం మాగ్రామంలో మాకళ్ళ ముందే అనేకమంది మద్యంకు బానిసలై అనారోగ్యం తో చనిపోయారని తెలిపారు. భీమవరం మండల పార్టీ ప్రధానకార్యదర్శి కౌరు పృథ్విశంకర్ మాట్లాడుతూ విషరసాయనాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ మద్యాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి తన రాష్ట్రంలో నిషేధించారని అదే నాసిరకం మద్యాన్ని జగన్ అధిక ధరల కు అమ్ముతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నా రని విమర్శించారు.

ఒక విలేఖరి మాట్లాడు తూ జిల్లా పార్టీ అధ్యక్షురాలును సస్పెండ్ చేయాలని టిడిపికి చెందిన ఒక వ్యక్తి సమా వేశా న్ని నిర్వహించారని, ఒక టీవీ ఛానల్లో భీమవరం నియోజవర్గ టిడిపి మూడు ముక్క లైందని కథనం ప్రచారం చేశారని వివరణ కోరారు.

## ప్రమాదంలో గాయపడిన శ్రీనుని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ

గండేపల్లి మండలం గురువారం ఎన్ టి రాజాపురం శ్రీను ఇంటికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వెళ్లి శ్రీనును పలకరించి ఆయన యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన కాను కొలన శ్రీను సుమా రు ఆరు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అప్పుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రాజ మండ్రి సాయి హాస్పటల్ నందు ఆయనకు వైద్య చికిత్స చేయించగా ఆయన కాలును తొలగించడం జరిగింది. ఇటీవల ఆయనకు కృత్రిమ కాలు అమర్చారు. అనంతరం అదే



గ్రామానికి చెందిన యన్నం శ్రీనివాస్ తల్లి వరాలమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేసిన జ్యోతుల నెహ్రూ ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, బొల్లారెడ్డి రామకృష్ణ, కంటి పూడి సత్యనారాయణ, పాలచర్ల సత్యనారా యణ, పరిమి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



రామచంద్రపురం పట్టణం 21వ వార్డులో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మ ణ్యం ఆదేశాల మేర కు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ప్రభు త్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పట్టణపార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు నండూరి ఫణికుమార్ , మేడిశెట్టి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి చక్రవర్తి, బళ్ళలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పంపన శ్రీనువాసరావు, ముత్యాల బాబ్జి, కొసనా శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కానుకొల్లు గ్రామంలో జగ్జీవన్ జయంతి



ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం కానుకొల్లు గ్రామంలో సంఘసంస్కర్త,స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ 115 వ జయంతి టిడిపీ గ్రామ అధ్యక్షుడు మరియు మండవల్లి మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.

## జర్నలిస్టు మూర్తిని పరామర్శించిన టిడిపి నేతలు




టీవీ5 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, ప్రముఖ సినీయర్ జర్నలిస్ట్ మూర్తి తండ్రి వీరభద్రరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో గురువారం టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిరామ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణలు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. గురువారం కాకినాడ జిల్లా కరప గ్రామంలోని మూర్తి స్వగృహానికి వెళ్లి వీరభద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మూర్తిని పరామర్శించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## నాలుగేళ్లలో మద్యం వ్యాపారంతో వేల కోట్లు దండుకున్న జగన్ : నల్లమిల్లి



సీఎం జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్లలో మద్యం వ్యాపారం ద్వారా 41వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి దండుకున్నా రని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రి కేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు అనేది ఏ విధంగా ఉంటుందనేది అనేక విషయంలో చూసాం. మద్యం విషయంలో ఎన్నికల ముందు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు ఇప్పుడు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారనేది మనం చూస్తున్నామ న్నారు. తన సొంత ఆదాయం పెంచుకో వడం కోసం ఎన్నికల ముందు సంపూర్ణం గా మద్యం నిషేధం చేస్తామని ఆ తరువా త అధికారం లోకి వచ్చిన తరువాత ఈవేళ మాట తప్పి మడమ తిప్పి తన అనుయాయులతో చేయిస్తూ ఈ రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 41 వేల కోట్ల రూపాయలు దోచుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు 2019లో మైనిఫెస్టో ఒకసారి చుస్తే కాపురంలో మద్యం చిచ్చు పెడు తుంది అందుకు మేము అధికారంలోకి వచ్చాక మద్యాన్ని మూడు దశలలో నిషేధం చేస్తామని, మద్యాన్ని ఫైవ్ స్టార్ హెూటల్స్ కి మాత్రమే పరిమితం చేస్తా మని 2019ఎన్నికల మేనిపెస్టో లో జగన్ ఇచ్చిన హామీ మరల అందులోనే మద్యం నిషేధం చేసే మరల ఓటు అడుగుతామని స్పష్టంగా చెప్పడం జరిగింది. 2024లో మరి ఏవిధంగా ఓటు అడుగుతారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నాసిరకం మద్యం సరఫరా అవుతుంది జగన్మోహన్ రెడ్డి అనుయాయుల ద్వారా, ఆ నాసిరకం మద్యం త్రాగడం వలన నాడీ వ్యవస్థ దెబ్బ తింటుంది అని విష రసాయనాలు బాడీ లో ప్రవేశిస్తున్నాయని చెన్నై కి చెందిన ఎస్ జిఎస్ ల్యాబ్ రిపోర్ట్స్ లో వెల్లడించిన సంగ తిని కూడా మనం మీడియాలో చూసాం. అదే విధంగా ఈ నాసిరకం మద్యం త్రాగి ఇటువంటి లక్షణాలు రావడం వలన ఏపీలో రేప్‌లు, హత్యలు కానీ, మహిళలను ఇబ్బందులు పెట్టడం కానీ, హత్యాచారా లు, హత్యలు పెరిగాయి అని సాక్షాత్తు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి పార్లమెంట్ లో తెలపిన సంగతిని కూడా మనం చూసాం. దాదాపుగా 58వేల నేరాలు మహిళపై జరిగాయి అనేది కేంద్ర మంత్రి ఇచ్చిన సమాచారమన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినంత వైద్య సిబ్బంది, పరికరాలు, మందులు సమకూర్చలేని జగన్ ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థతో ప్రజల ప్రాణాలు కాపాడతామని చెప్పడం పెద్ద జోక్

- ఆలపాటి రాజా, మాజీ మంత్రి

# ఫారెస్ట్ అసైన్డ్ భూముల్లో అక్రమ తవ్వకాలను పరిశీలించిన దేవినేని ఉమా

ఫారెస్ట్ అసైన్డ్ భూముల్లో అక్రమ తవ్వకాలను దేవినేని ఉమా పరిశీలించారు. ఫారెస్ట్ భూములు పేద రైతుల వద్ద అసైన్డ్ భూములను బెదిరించి లాక్కుని అక్రమ తవ్వకాలు చేస్తున్న వైసీపీ నేతలు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదు అధికారులు ఫోన్లు ఎత్తలేదు దొంగలకు రాసి ఇచ్చేశారు దోచుకోమని పంచభూతాలను దోపిడీ చేస్తున్నారు వీళ్లను తరిమి తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది. పోలీసు రెవెన్యూ ఫారెస్ట్ ఇరిగేషన్ అన్ని శాఖలు మూసుకుని కూర్చున్నారు. వందల లారీలు ఆపిన. గ్రామస్తులు ఎన్నిసార్లు ఆపినా నో పోలీస్ .. కలెక్టర్, సబ్ కలెక్టర్ రావడానికి తీరికలేదు. విజయవాడలో మగధ లే అవుట్లో



లక్షల ట్రిప్పులు పోశారు. బుడమేరు వంతెన కోసం పోసిన మట్టి పోలవరం కాలవ రక్షణ కట్టగా ఉన్న మట్టిని పందికొక్కుల దోచేశారు. దొంగలు దుష్టులు దరిద్రులు అశుద్ధం తినేవారు అంతా కలిసి దోపిడీ చేశారు ఈ దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తారు వీళ్ళని శిక్షించి జైల్లో పెట్టాలి. వెలగలేరు, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, షాబాద్, నైనవరం, సూరంపల్లి, నున్న, పాతపాడు కండ్రిక గ్రామాల్లో అక్రమ తవ్వకాలు ముఖ్యమంత్రి బందు వర్గం కడప జిల్లా అనుచరులు ఉన్నారు. ఇరిగేషన్ మంత్రి రాంబాబు అనుచరులు, చిత్తూరు జిల్లా మంత్రి అనుచరులు, ఎమ్మెల్యే బంధువులు వాళ్ళ అనుచరులు ఎమ్మెల్సీ అనుచరులు పక్క జిల్లా ఎంపీ అనుచరులు పందికొక్కుల్లా దోచుకు తింటున్నారు. స్పందనకు స్పందన లేదు ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు సామాజిక మాధ్యమాల ద్వారా పెట్టిన ఫలితం శూన్యం. కొండపల్లి అడవిని కొట్టేశారని అన్నారు.

# నాలుగేళ్లలో భారీగా మద్యం దోపిడి



నాలుగేళ్లలో జగన్ రెడ్డి మద్యం దోపిడీ 41 వేల కోట్లు అని ప్రభుత్వంపై విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ధ్వజమెత్తారు. మద్యం విక్రయాల్లో కొట్టేసిన కమిషన్ 28 వేల కోట్లు. టీడిపి హాయంలో డిస్టిలరిల నుండి కొనుగోలు క్వార్టర్ బాటిల్ కు 7.30 రూ చెల్లించగా, వైసీపీ 33 రూ కొంటూ కొట్టేసిన కమిషన్ 13,500 కోట్లు. ఎన్నికల ముందు మద్య నిషేధం మూడు దఫాల్లో అన్నావు ఎక్కడ! బ్యాంకులకు మందుబాబులను 15 ఏళ్లు కుదవ పెట్టారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి మందుబాబుల సంపాదన లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే షాదీఖానా పాడుబడింది: చదలవాడ



వైసీపీ ప్రభుత్వం పట్టణంలోని షాదీఖానాను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ముస్లింలకు అన్యాయం చేస్తోందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు. పట్టణంలోని షాదీఖానాను ముస్లిం మైనార్టీ నాయకులు,టీడీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ టీడీపీ హయాంలో షాదీఖానాను అద్భుతంగా నిర్మించి పేద ముస్లింలు పెళ్లిళ్ల,ఫంక్షన్లు చేసుకోవడానికి అందుబాటులోకి తెచ్చామన్నారు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వం షాదీఖానాను పర్యవేక్షణను గాలికొదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే షాదీఖానా పాడుబడిందని. తలుపులు కిటికీలు పగిలిపోయాయని అన్నారు.కనీసం షాధీఖానాకు కరెంట్ బిల్లు,నీటి పన్ను,ఆస్తి పన్ను కట్టలేని స్థితిలో షాధీఖానా ప్రభుత్వం ఉందన్నారు.ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ముసాఫిర్ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన



జగ్గయ్యపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముసాఫిర్ ఖానా నిర్మాణానికి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శంకుస్థాపన చేశారు. గత రంజాన్ మాసంలో ఈద్గా వద్ద ముసాఫిర్ ఖానా నిర్మాణం చేస్తా అన్న మాటకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లా డుతూ పేద ముస్లింలు ఎవరైనా అద్దె ఇళ్లలో ఉంటూ చనిపోతే వారి చివరి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలలో ఈ ఆలోచన చేయడం జరిగినదని, ఏ పేద ముస్లింలు అయిన చనిపోయిన తర్వాత వారి కార్యక్రమాలు ఈ ముసాఫిర్ ఖానాలో ఉచితంగా చేసుకోవచ్చు అని అన్నారు.



పిడుగుపాటుతో మృత్యువాత పడిన పెదకూరపాడు గ్రామ కౌలు రైతు ఏనుగుల నరసింహారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కుటుంబం అండగా నిలిచింది.. మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు మంగళవారం మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ తెలుగుదేశం కుటుంబ సభ్యులు సమకూర్చిన లక్ష రూపాయలు నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ... పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



ఈ నెల 12,13,14 తేదీలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా పర్యటనకు నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం నియోజకవర్గాలకు వస్తున్న సందర్భంగా హనుమాన్ జంక్షన్ లో మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, బోడె ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుళ్ళయ్య, బచ్చుల బోష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ స్వర్గీయ కంచి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ మంత్రి కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి శావల దేవదత్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.



నియోజకవర్గ స్థాయిలో సోషల్ మీడియా సమావేశం లో పాల్గొన్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు, మండల, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్, ఐటీడీపీ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



> రాబోయే ఎన్నికల్లో గెలివడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలి. జరిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా తీర్పు స్పష్టంగా ఉన్న మా ఓటర్లు వేరే ఉన్నారని స్పష్టత ఇచ్చిన సైకో ప్రభుత్వం. ముందస్తు జాగ్రత్తలు వహించాలి.
> - కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే

# అన్న క్యాంటీన్లో అద్భుతమైన భోజనాన్ని అందిస్తున్న కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి పట్టణంలో సుమారు వంద నుంచి 150 రూపాయలు భోజనానికి విలువ చేసే భోజనాన్ని కేవలం ఐదు రూపాయలకే అందించడం వెంకటగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దాతృత్వానికి అర్థం పడుతుంది. కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంతో ఖర్చుతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సేవలు వెలకట్టలేమని పలుమూరు అన్న క్యాంటీన్లో భోజనం చేసిన పేదలు అన్నారు. అన్నా క్యాంటీన్‌లో భోజనం అద్భుతంగా ఉందని అన్నారు.మంచి క్వాలిటీ బియ్యం సాంబారు, పచ్చడి, తాలింపు, ఊరగాయ పప్పుల పొడి.పెరుగు చారు.పెరుగు, ఐదు రూపాయలకు అందిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకులను వేనోళ్ల అభినందిస్తున్న వెంకటగిరి నియోజకవర్గం ప్రజలు. రోజుకు సుమారు 300 మందికి కేవలం ఐదు రూపాయలకే భోజనం అందించడం గొప్ప ప్రజా ప్రయోగ కార్యక్రమమన్నారు. 400 కూలీలో 100 రూపాయలు భోజనానికి పోయేవి ఒక బేల్దారి ప్రకటన మాకు నిత్యం గృహ నిర్మాణానికి వెళ్తే రోజుకు 400 ఇస్తారని అందులో 100 రూపాయలు భోజనానికి పోయావని నేడు కేవలం ఐదు రూపాయలకే అద్భుతమైన బోజనం అందించడం మాకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని ఒక బేల్దారి మేస్త్రి నిర్వహకులను అభినందించారు.

దూర ప్రాంతాలను వచ్చి కొందరు వ్యక్తుల అన్న క్యాంటీన్ గురించి అన్న మాటల్లో రాపూరు, సైదాపురం, బాలయపల్లి మరియు డక్కిలి మండల కొందరు వ్యక్తులతో మాట్లాడితే అన్న క్యాంటీన్లో భోజనం హొటల్స్ ఏమాత్రం తీసిపోని విధంగా కేవలం ఐదు రూపాయలకు భోజనం అందించడం అభినందించ దగ్గర విషయమని అన్నారు. ఆయన నిర్మల తో మాట్లాడుతూ రోజుకు సుమారు 300 పైగా అన్నాకంటలో భోజనం చేస్తున్నారని నిరోహులు తెలిపారు ఒక రోజుకు సుమారుగా 25 వేల రూపాయలు ఖర్చు అవుతుందని భోజనం నాణ్యతలో రాజీ పడొద్దు అని కురుగొండ్ల రామకృష్ణ తెలిపినట్లు వారన్నారు.వేడి నీళ్లతో భోజనం చేసే ప్లేట్లు కడగడం బాగుందని భోజనానికి ముందు పేట్లు వేడి నీళ్ళతో కడిగి ప్రజలకు అందించడం చాలా బాగుందని అన్నారు పలు సేవా కార్యక్రమాల్లో వెనకడుగు వేయని కురుగొండ్ల రామకృష్ణ ఎన్నో ఏళ్ల నుంచి వెంకటగిరి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఎంతో ఖర్చుతో కూడుకున్న అన్నా క్యాంటీన్ నిర్వహించడం కురుగొండ్ల సేవకు నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిం చడం జరిగింది. ఇలాంటి వ్యక్తికి వెంకటగిరి నియోజక వర్గ ప్రజలు అండగా ఉంటారని వారు అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టిడిపి సమావేశం



నెల్లూరులోని ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం.వేదిక ఏర్పాట్లను టీడీపీ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మీడియాతో మాట్లాడారు. నెల్లూరులో జరిగే జోన్ 4 సమీక్ష సమావేశానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. నెల్లూరు తిరుపతి, చిత్తూరు, రాజంపేట, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్యనేతలతో సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉండాలని, అవినీతి, అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కార్యాచరణ చేయాలన్నారు. ఓటరు జాబితాలో అక్రమాలు, అక్రమ కేసులు, వేధింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారని తెలియజేశారు. ప్రభుత్వ అవినీతి, అసమర్ధను ఎండగట్టడంతో పాటు ఎన్నికల్లో విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలో వచ్చే ఏడాది పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా స్పష్టత రానున్నదని, వచ్చే ఎన్నికల్లో జోన్ 4లోని 35 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయమే సమావేశం అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో టిడిపి సమీక్షా సమావేశం



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో టీడిపి తిరువూరు మండలంలో క్లస్టర్ ఇంఛార్జిల అధ్యక్షతన యూనిట్ ఇంఛార్జిలు . బూత్ కన్వీనర్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శావల దేవదత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి బటన్ నొక్కటం ద్వారా వేసిన డబ్బులను కోట్లల్లో గ్రామానికి ఖర్చు చేశాము అని చెప్తున్నారు. ప్రతి గ్రామానికి కోట్లలో మీరు ఇచ్చామని చెబుతున్న డబ్బులుతో ఏమీ అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాలు విసిరారు. తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న సైకో జగన్మోహన్ రెడ్డి మీద రాబోయే ఎన్నికల్లో గెలవడానికి బూత్ కన్వీనర్లు యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు చాలా అప్రమత్తంగా ఉండాలని 108 నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా తీర్పు స్పష్టంగా ఉన్న మా ఓటర్లు వేరే ఉన్నారు అని స్టేట్మెంట్ ఇచ్చిన సైకో ప్రభుత్వం గత ఎన్నికల్లో వేలాదిగా దొంగ ఓట్లు చేర్చుకొని పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి వారితో ఓట్లు వేయించుకొని గెలిచిన చరిత్ర ఈ ప్రభుత్వానిదని ఆయన ఎద్దేవా చేశారు. ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపైనందుకు ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రాష్ట్రంలో మద్యం నిషేదించాలి : మురళీధరరావు



ఏపిలో వైఎస్సాఆర్‌సీపీ ప్రభుత్వం 41,500 కోట్ల రూపాయల మధ్యం దోపిడి చేసిందని, రాష్ట్రంలో మద్యం నిషేధం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమవేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు అన్నారు. పార్టీ నేతలు జీవి నాగేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యదర్శి మేక శివరామకృష్ణ,రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కా"కార్యదర్శి మేకా పూర్ణచంద్రరావు.రేపల్లె పట్టణ, రేపల్లె రూరల్,చెరుకుపల్లి,నగరం మండల పార్టీ అధ్యక్షులు గోగినేని రామారావు,కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు,మల్లాది రామకృష్ణ,చింతల సుబ్బారావు,రేపల్లె నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు బొర్రా సూర్యరాజ్,మాజీ యంపిపి విచారపు వీరయ్య, పద్మశాలి సాధికారత రాష్ట్ర కమిటీ సభ్యుడు తాడిపర్తి మల్లిఖార్జునరావు, జిల్లా నాయీబ్రాహ్మణ సాధికారత కన్వీనర్ తంగెళ్లమూడి సాయిబాబు, వంగర శ్రీను,డొక్కు అయ్యా మరియు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి జగ్జీవన్ చేసిన సేవలు చిరస్మరణీయం



సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ నాయకుడు,సంఘసంస్కర్త, బాబూజీ గా పేరుపొందడం, అంటరానివారికి సమానత్వం కోసం అలిండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. అతి పిన్న వయసుకుడిగా మొట్టమొదటి కార్మిక మంత్రిగా పదవి చేపట్టడమే గాక భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పని చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు,కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



> వైసీపీ అధికారం వెలగబెట్టిన ఈ నాలుగేళ్లలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. కేసులకు భయపడి ప్రత్యేక హోదా, ఎగువభద్ర ప్రాజెక్టుపై జగన నోరు మెదపడంలేదు. లోకేశ్ పాదయాత్ర ఓ ప్రభంజనంలా సాగుతోంది. - కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



పుంగనూరు పట్టణం నందు 9.10.11.12 వ వార్డుల్లో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమము పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లారామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, వేపకుంట గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సాకే వెంకటేష్ ఈరోజు వేపకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల సునీతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.



ఆళ్లగడ్డ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ఇంచార్జి బండారు భాస్కర్ యాదవ్, ఆతనితోపాటు మరో 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ.

# ఏరులై పారుతున్న నాసిరకం మద్యం



నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న నరరూప రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ రెడ్డి మద్యం దోపిడీ 41 వేల కోట్లు. గత ఎన్నికల ముందు మద్యపానం నిషేధం అన్న జగన్ రెడ్డి నేడు అక్రమ సంపాదన కోసం మాట తప్పి మడమ తిప్పి తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి ప్రజల ధన మాన ప్రాణాల్ని బలి తీసుకుంటున్నాడు. వైసీపీ అధికారంలోకి రాగానే నేషనల్ ఇంటర్నేషనల్ మద్యం బ్రాండ్లు రద్దు చేసి తన భనామీలు వైసిపి నేతలకు చెందిన డిస్టలరీలో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారు. నాసిరకం మద్యంలో విష రసాయనాలు ఉన్నట్టు చెన్నైలోనే ఎస్.జి.ఎస్ ల్యాబ్ పరీక్షల్లో వెల్లడయ్యిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ వడ్డెర సాధికారిక, కుమ్మర శాలివాహన కన్వీనర్లు వడ్డే వెంకట్,పోతులయ్య పాల్గొన్నారు.



చాగలమర్రి పట్టణం 15వ వార్డులో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ

# ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు చేయూత



తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ ఎన్నారై టిడిపి సెల్ ఎన్నారైల సహాయ సహకారాలతో ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను చేస్తుంది. ఇందులో భాగంగా తెనాలికి చెందిన అయినంపుడి శ్రీహరి గారు అమెరికాలోని చార్లెట్ నగరంలో నివసిస్తు న్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో చంద్రబాబుని కలిసిన అంతరం వారు అందించిన స్ఫూర్తితో ఇక్కడ చదువుకుంటున్న ఇద్దరు విద్యార్థులకు మాజీ మంత్రులు నక్క ఆనంద్ బాబు జవహర్ చేతుల మీదుగా వారికి ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళ్తే గుంటూరు చెందిన తాడిమళ్ల జాన్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు. 2019 జనవరి 7న గుండెపోటుతో మరణించారు. వీరి కుమార్తె షెర్లీ ఫామ్ సి ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్స్ లో 4 వ సంవత్సరం చదువుతోంది. అదేవిధంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, దొటేపల్లి గ్రామానికి చెందిన జి. రవిచంద్ర నాయుడు 24/07/2020 న కరోనాతో మరణించారు. వీరు తెలుగుదేశం పార్టీలో ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పని చేస్తున్నారు. వీరిరువురి కుటుంబాలకు శ్రీహరి వాలి కాలేజ్ ఫీజుల కొరకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయం అందించిన అయినంపుడి శ్రీహరి తో పాటు మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, జవహర్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







## పలువురిని పరామర్శించిన రాజేంద్రప్రసాద్

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనగాల సుబ్బా రావు అస్వస్థతకు గురైన సందర్భంగా వారిని మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ ఉప్పులూరు గ్రామంలో వారి స్వగృహం నందు పరామర్శించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీలంక వెంకట కిషోర్ బాబు హఠాన్మరణం బాధాకరం. వారి మృతికి సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి సానుభూతి తెలియ జేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు లాం స్వామినాథం మృతికి సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. అలాగే గతంలో ఏపీపీగా పని చేసిన లాం చిన్న ఇబ్రాయిల్‌కి ప్రమాదం జరిగినందువలన వారిని కూడా పరామర్శిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చలసాని రాధాకృష్ణ, పడవల మధుసూదన రావు, అన్నే మురళీకృష్ణ, ఉప సర్పంచ్ బొడ్డు నాగమల్లే శ్వరరావు, ఎలిసెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## జగన్ హయాంలో ధరల మంట

జగన్ ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్నప్పుడు టీడీపి ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడుకార్యక్రమం మొదలుపెట్టిందని. అందులో భాగంగానే పెట్రోల్, డీజిల్ తో పాటు నిత్యవసర ధరలన్నీ పెంచేస్తున్నారని ప్రచారం చేశారు. నేను వస్తున్నాను, అన్ని వస్తువుల ధరలు తగ్గిస్తానని హామీల మీద హామీలు గుప్పించారు. అధికారంలో వచ్చిన తర్వాత మాట తప్పి, మడమతిప్పి రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని చెప్పి ప్రస్తుతం ధరలను పరుగులు పెట్టిస్తున్నారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చేనాటికి కిలో బియ్యం 38 రూపాయలకు దొరికేవి. ఇప్పుడు వాటి ధర 55కు చేరింది. నాడు 80 రూపాయలుగా ఉన్న వంట నూనె ధర ఇప్పుడు 200లకు పెరిగింది. 75 రూపాయలుగా ఉన్న కందిపప్పు నేడు 120 రూపాయలైంది. 52 రూపాయలకు దొరికిన పెసరపప్పు ధర 150 కి చేరింది. 65 రూపాయలుగా ఉన్న సెనగపప్పు 75 రూపాయలకు చేరింది. అప్పుడు 26 రూపాయలుగా ఉన్న చక్కెర ధర దాదాపు రెట్టింపు అయింది. కిలో బెల్లం ధర అప్పుడు 48 గా ఉంటే ఇప్పుడు 80 రూపాయలు పెట్టవలసి వస్తుంది. 125 రూపాయలు దొరికే చింతపండు ధర 400 రూపాయలకు ఏక బాకింది. ఇక కూరగాయల ధరల సంగతి చెప్పనక్కర్లేదు. నాడు 200 రూపాయలు పట్టుకొని మార్కెట్ కు వెళ్తే సంచి నిండా వారానికి సరిపోయే కూరగాయలు వచ్చేవి. నేడు 500 రూపాయలు తీసుకెళ్లినా సంచి నిండడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అల్లం నుంచి బెల్లం వరకు ఇంట్లో ఉపయోగించే ప్రతి వస్తువు ధర జగన్ హయాంలో పెరిగి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ ధర భారంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం ఇక్కట్లు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. రాష్ట్రంలో వైసిపి అధికారంలో వచ్చేనాటికి కరెంట్ బిల్లు నెలకు 200 నుంచి 300 వస్తే, ఈరోజు 500 నుంచి 800 కు చేరింది. వీటన్నిటికీ తోడుగా ఇంటి పన్ను పెంచడంతోపాటు చెత్త పన్ను అదనంగా వసూలు చేస్తూ జగనన్న ప్రజలకు వాతలు పెడుతున్నాడు. పదివేల రూపాయలకు దొరికి లారీ ఇసుక ధర 40 వేలకు పెరిగి ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. సంపూర్ణ మధ్య నిషేధం పేరుతో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి ఆ విషయాన్ని మర్చిపోయి మద్యం ధరలను విపరీతంగా పెంచేసి కుటుంబాల్లో చిచ్చు రేపారు. ధర ఎంత పెట్టి తాగుతున్న అది ఏ బ్రాండో తెలియదు. అది ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న లిక్కరో, చీప్ లిక్కరో కూడా తెలియని పరిస్థితి. ఆఖరికి పేదవాడికి అందుబాటులో వినోదం అందించాలని సినిమా టికెట్ల ధరలు తగ్గిస్తే అందరూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని ఇలాంటి వారంతా యాంటీ పూర్ అని కామెంట్ చేసిన జగన్ ఆ నిర్ణయం అమలు లోకి వచ్చిన మూడు నెలలకే యూటర్న్ తీసుకొని అమాంతం టికెట్ ధరలు పెంచేశారు. పేదల కోసం వినోదం అని చెప్పిన ప్రభుత్వం సినిమా టికెట్ల ధరలు ఎందుకు పెంచిందో అర్థం కాని విషయం. మూడు నెలల్లోనే ఆ పేదలంతా ధనవంతులైపోయారా అన్నది ముఖ్యమైన ప్రశ్న. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ పదే పదే క్లాస్ వార్ (పేద,ధనిక ) గురించి మాట్లాడుతుంటే దయ్యాల వేదాలు చెల్లించినట్లు ఉంది. అందుకే ఆయన పేదోళ్ల నిత్యావసరాల విషయంలో తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాలే నిదర్శనం. వైసిపి హయాంలో ఇలా ఇష్టారీతిన పెంచిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల సామాన్యుల నెల ఖర్చు 50% పెరిగిందని వివిధ సర్వేలు తెలుపుతున్నాయి.

# ఒత్తిళ్లను అధిగమిద్దాం ! ఆరోగ్యంగా జీవిద్దాం !

### నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం :




ఆధునిక జీవతం మానసిక ఒత్తిళ్ల మయం. దీనివల్ల చిన్న వయసులోనే గుండె సమస్యలు, రక్త పోటు, మధుమేహం లాంటి శారీరక రుగ్మతలు ఆవహిస్తున్నాయి. సామర్థ్య సమస్యల వల్ల కొత్త దంపతులు విడి పోతున్నారు. డిప్రెషన్ ఆవహించి మనిషిని పీల్చి పిప్పి చేస్తున్నది. ఒత్తిడి వల్ల అన్ని వయసుల వారు, వివిధ వర్గాల వారు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటన్నింటికీ పరిపూర్ణ ఆరోగ్యమే పరిష్కారం. అందుకే డబ్బు, సంపద, హోదాల కంటే ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు విజ్ఞులు. ఈ విషయం గుర్తు చేయడానికి ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపు కుంటాము. ఈ ఏడాది 75 దినోత్సవం సందర్భంగా అందరికీ ఆరోగ్యం లక్ష్యం కావాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. ఆ స్ఫూర్తితో ప్రతివారు ఆరోగ్య పరిరక్షణ ఒక లక్ష్యంగా పెట్టు కోవాలి. ఆరోగ్యం అంటే కేవలం రోగాలు లేని స్థితి కాదు. మానసిక, శారీరక, సామాజిక సమతుల్యత కలిగి ఉండటం అన్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం. అంటే ఆరోగ్యం భావోద్వేగ, మానసిక, సామాజిక శ్రేయస్సును కలిగి ఉంటుందని అర్థం. జ్ఞానం, అవగా హన, ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. మానసిక ఆరోగ్యం స్వీయ శ్రేయస్సు, సమర్థత , స్వయం ప్రతిపత్తి , యోగ్యత, భావోద్వేగ సమతుల్యత, వాస్తవి ఆలోచనలకు అద్దం పడుతుంది. సానుకూల ఆలోచనలు, సమగ్ర వ్యక్తిత్వం, సామాజిక స్పృహ, జీవన మార్గం మానసిక ఆరోగ్యానికి మూలాలు ఉంటాయి. సాంస్కృతిక భేదాలు, ఆత్మాశ్రయ అంచనాలు, పోటీ, వృత్తిపరమైన సిద్ధాంతాలు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధి ంచిన కొన్ని ప్రారంభ సంకేతాలను మనం ముందుగానే గుర్తించ వచ్చు. నిద్ర సమస్యలు, నిరాశ, నిస్పృహ, ఆకలి లేకపోవడం స్వీయ హాని లేదా ఇతరులకు హాని కలిగించే ఆలోచన, సర్దుకోలేక పోవడం, ఆత్మహత్యా భావన లాంటివి మానసిక సమస్యలకు చిహ్నాలు. స్థూలంగా చెప్పాలంటే ఈ సమస్యలను మానసిక ఒత్తిడిగా చెప్పవచ్చు. సూక్ష్మంగా పరిశీలిస్తే వివిధ మానసిక రుగ్మతలకు ఒత్తిడి మూలంగా కనిపిస్తుంది. భయం, ఆందోళన, వ్యాకులత, డిప్రెషన్ తదితర రుగ్మతలకు ఒత్తిడి ప్రధాన కారణం. మానసిక ఒత్తిడి మనసు, శరీరం, మానవ సంబంధాలను దెబ్బతీస్తుంది. పలు మానసిక, శారీరక రుగ్మతలకు, సామాజిక సమస్యలకు దారితీస్తుంది. సమతుల ఆహారం, చక్కని వ్యాయా మం, తగినంత నిద్ర, సత్సంబంధాలు, నైతిక విలువలు, ఉత్తమ అలవాట్లు, జీవన శైలి ద్వారా మానసిక ఆరోగ్యం పరిపుష్టం అవుతుంది. మానసిక ఒత్తిళ్లకు ఆలోచనలే మూలం. ప్రతికూల భావాలు, స్పందనలు ఒత్తిడికి మూలాలు. సమస్యలు, అవరోధాలు ఎదురైనపుడు తట్టుకుని పరిష్కార మార్గాలు అన్వేషిస్తే ఒత్తిళ్ళు దరిచేరవు. ఒత్తిళ్ల నిర్వహణపై అవగాహన పెంపొందించుకోవాలి. ఆరోగ్య కరమైన అలవాట్లు, జ్ఞానం, సామర్థ్య, నైపుణ్యాలు, ఓర్పు, కూర్పు, నేర్పు అలవర్చుకున్న వారికి వత్తిళ్ల వరాలవుతాయి. సానుకూల ఆలోచనలు, వాస్తవిక దృక్పథం ఉన్న వారికి సమస్యలు సవాళ్ళుగా కనిపిస్తాయి. సమర్థ వంతంగా వాటిని సాధించి విజేతలుగా రాణిస్తారు. అందుకే డబ్బు, సంపాదన కోసం పరుగులు మాని కొంత సమయం ఆరోగ్యం కోసం కేటాయిద్దాము. సంపూర్ణ ఆరోగ్యం, సంగ్ర వ్యక్తిత్వం, సామాజిక నైపుణ్యాలు స్వంతం చేసుకుందాం.



డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి

# యువతను జగన్ నట్టేట ముంచాడు



నక్కా ఆనందబాబు

ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాము. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను నట్టేటా ముంచాడనీ మాజీ మంత్రి, పోలీస్ సభ్యులు నక్కా ఆనందబాబు మీడియా సమావేశంలోఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు లేవు ఉన్న పరిశ్రమలు తన్ని తరిమేశాడు ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల పరిస్థితి ప్రశ్న అధికంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సుమారు ఇప్పుడు వరకు 21,000 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఒక నివేదిక ప్రకారం 2019 ఏప్రిల్ నాటికి 4% ఉన్న నిరుద్యోగిత 2022 డిసెంబర్ నాటికి 7.7% కి పెరిగింది అంటే వీరి చేతగానితనం మనకు అర్థమవుతుందన్నారు. టీడీపి హయాంలో5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని స్వయంగా మీ మంత్రి శాసనసభలో చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా 15 లక్షల ఉద్యోగాలకు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుడితే జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చి అమరావతిని నిర్వీర్యం చేశాడు. తెలుగుదేశం పార్టీ హయాంలో డీఎస్సీ నిర్వహించి సుమారు 18 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తాను అని చెప్పి బూటకపు వాగ్దానాలు చేసే అధికారులకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎన్ని టీచర్ల పోస్టులు భర్తీ చేశాడో చెప్పాలన్నారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని అప్పులాంధ్రగా మార్చారు. చంద్రబాబు హయాంలో స్వర్ణాంధ్రప్రదేశ్, హరితాంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రం నేడు గంజాయికి కేరాఫ్‌గా నిలవడం దురదృష్టకరం. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# ప్రభుత్వం విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తోంది: రామకృష్ణ

విద్యారంగం పరిస్థితి దారుణంగా తయారైందని, విద్యార్థులతోపాటు, బోధనా బోధనేతర సి బ్బంది సంతృప్తికరంగా లేరని, జీవో 117తో ప్రభుత్వం విద్యార్థులకు విద్యను దూరంచేసిందని. చివరిఏడాది ముగిసేనాటికి విద్యావ్యవస్థను సర్వనాశనంచేయడమే లక్ష్యంగా పాలకులు పనిచేస్తున్నారని, సెలవురోజుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మనడంవల్ల ఎవరికి ఎలాంటి ప్రయోజనమో మంత్రి బొత్స విద్యాశాఖాధికారులు చెప్పాలని టీడీపీనేత, మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ....

"పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చాక, సిలబస్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని పాఠశాలలకు రమ్మంటూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం. తక్షణమే మంత్రి బొత్ససత్యనారాయణ, విద్యాశాఖాధికారులు సదరు ఉత్తర్వులపై పునరాలోచన చేసి, వాటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం తమపై కక్షసాధిస్తోందని ఇప్పటికే ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఉత్తర్వులతో ప్రభుత్వంపై వారికి ఉన్న కొద్దో గొప్ప సానుకూలతను కూడా దూరం చేసుకోవద్దని పాలకులకు సూచిస్తున్నాం. ఉపాధ్యాయులకు, విద్యారంగానికి సంబంధించి ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదు. 6వ తేదీవచ్చినా 24శాతం ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేదు. 5పాతడీఏలు, 3 కొత్తడీఏలు బకాయిపెట్టాడు. 2019 ఎన్నికలకు ముందు ప్రతిఏటా మెగాడీఎస్సీ ప్రకటిస్తానని, ఉపాధ్యాయుల కొరత లేకుండా చేస్తానని, ప్రపంచంలోనే అత్యంత ఉన్నతప్రమాణాలతో రాష్ట్రవిద్యా విధానాన్ని తీర్చి దిద్దుతానని జగన్ హామీలు ఇచ్చాడు. కానీ అధికారంలోకి వచ్చాక జగన్ తీసుకున్న నిర్ణ యాలతో రాష్ట్ర విద్యారంగంలో అల్లకల్లోలం ఏర్పడిందనే చెప్పాలి. విద్యార్థుల్ని తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఎప్పుడైతే నిరాశానిస్పృహలకు లోనవుతారో,



అప్పుడు విద్యార్థులకు ఆసక్తి సన్నగిల్లుతుంది. దానివల్ల బోధనాభ్యాసన దిగజారిపోయి విద్యాప్రమాణాలు పడిపోతాయి. ఇప్పటికే విద్యాప్రమాణాల్లో రాష్ట్రం 19వస్థానం నుంచి 3వస్థానానికి పడిపోయింది.

ఉపాధ్యాయులు వారిహక్కులకోసం పోరాడినప్పుడు, ఛలోవిజయవాడ కార్యక్రమం విజయ వంతంచేసిన వారిలో ఉపాధ్యాయులే అగ్రభాగాన నిలిచారన్న అక్కసుతో ముఖ్యమంత్రి వారి పై కక్షకట్టాడు. 6వతేదీ వచ్చినా ఇప్పటికీ 24శాతంమంది ఉపాధ్యాయులకు జీతాలు అందలేదు. పెన్షన్ దారుల పరిస్థితి మరీదారుణంగా ఉంది. 5పాతడీఏలు, 3కొత్తడీఏలు ప్రభు త్వం ఉపాధ్యాయులకు బకాయిఉంది. డీఏలు ఇవ్వని ప్రభుత్వం వాటికి సంబంధించిన ఇన్ కంటాక్స్ మాత్రం పక్కాగా కట్టించుకుంటోంది. హెల్త్ కార్డులు ఇవ్వకుండా వాటికోసం నెలనె లా రూ.300లు వసూలుచేస్తున్నారు. హెల్త్ కార్డులు పనిచేయక ఉపాధ్యాయులు చాలామం ది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. " వచ్చిందని ఆయన మండిపడ్డారు.

పదోతరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం ఉపాధ్యాయుల్ని పాఠశాలలకు రమ్మనడం దుర్మార్గంకాదా? అని ప్రశ్నించారు. 220రోజుల పనిదినాలు తగ్గుతున్నాయన్న వంకతో గుడ్ ఫ్రైడే వంటి సెలవుదినాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని పాఠశాలలకు రమ్మనడం సముచితంకాదన్నారు. సెలవురోజుల్లో ఉపాధ్యాయులు, పిల్లలు పాఠశాలలకు వస్తే ఏం అద్భుతం జరుగుతుందో ప్రభుత్వంచెప్పాలన్నారు. గుడ్ ఫ్రైడే, బాబూజగ్జీవన్ రామ్ జయంతి వంటి పబ్లిక్ హాలిడేస్ లో పాఠశాలలు పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఒత్తిడితో ఉపాధ్యాయులు వస్తారు.. పోతారుతప్ప, దానివల్ల విద్యార్థులకు, విద్యారంగానికి ఒరిగేదేంలేదన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా జగన్ ప్రభుత్వం ఉపాధ్యాయుల్ని నానా ఇబ్బందులుపెట్టిందన్నారు. ప్రాణాలుపోయినా సరే ఉపా ధ్యాయులు రావాల్సిందేనని ప్రభుత్వం మొండితనానికి పోవడంతో 1200మంది చనిపోయారు అని గుర్తు చేశారు. అంతమంది ఉపాధ్యాయుల ప్రాణాలవిలువను ఈ ప్రభుత్వం లెక్కకట్టగలదా? కరోనా వల్ల చనిపోయిన ఆరోగ్యశాఖసిబ్బంది, హెల్త్ వర్కర్లు, పారిశుధ్యసిబ్బంది కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చిన ప్రభుత్వం, ఉపాధ్యాయుల కుటుంబాలకు మాత్రం పైసా ఇవ్వలేదని దుయ్యబట్టారు.

117 జీవోతో పిల్లలకు పాఠశాలలు అందుబాటులో లేకుండా చేసి, ఏం సాధించారో పాలకులుచెప్పాలన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖాధికారులు సెలవురోజుల్లో ఉపాధ్యాయుల్ని పాఠశాలలకు రమ్మంటూ ఇచ్చిన ఉత్తర్వులపై ఆలోచనచేయాలి.

వెంటనే వాటిని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పబ్లిక్ హాలిడేస్ లో పాఠశాలలు నిర్వహించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకుంటే, ఉపాధ్యాయులు కూడా పాలకుల్లో కొంతమార్పు వచ్చిందని సంతోషిస్తారని రామకృష్ణ అభిప్రాయపడ్డారు.

# ప్రజాక్షేత్రంలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాలి



రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి మండలం సంబంధించిన క్లస్టర్ ఇన్చార్జిలకు, బూత్ కమిటీ ఇన్చార్జిలకు యూనిట్ కమిటీ ఇన్చార్జిలకు గ్రామ పార్టీ అధ్యక్షులకు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిలుగా హాజరై శిక్షణ తరగతులలో ప్రసంగిస్తూ ప్రజాక్షేత్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. శిక్షణా తరగతులకు రాష్ట్ర కార్యాలయం నుండి పరిశీలకులుగా విచ్చేసిన శివ శంకర్, నియోజవర్గ పరిశీలకులు రామిశెట్టి సత్యనారాయణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలకు సంవత్సరం కాలం ఉందనిఈ సంవత్సరకాలం క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు కలిసి ప్రతి 50 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికారక సారథి, మహిళా సారథి ఏర్పాటు చేసుకోవాలని ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ప్రతి ఇంటికి వెళ్లే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయవలసిన అవసరాన్ని తెలియ చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న బారాలను వివరించాలని గత ప్రభుత్వంలో ఉన్న రేట్లు ఈ ప్రభుత్వాలు ఉన్న రేట్లు ఎన్ని రెట్లు వ్యత్యాసం ఉందో తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజా, గండేపల్లి మండలం టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, క్లస్టర్ ఇన్చార్జిలు అడబాల భాస్కర్ రావు, పాలకుర్తి ఆదినారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలచర్ల సత్యనారాయణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఉండవల్లి వీర్రాజు, సుంకవిల్లి రాజా, అవసరాల బాలసుబ్రమణ్యం క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న జగన్: ధూళిపాళ్ల

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిలకలూరిపేట లింగం గుంట్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ పేరుతో భారీ ఎత్తున బహిరంగ సభలో పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. చిలకలూరిపేటకు పక్కనే ఉన్న ఎడవల్లి గ్రాములో దళితులపేర వున్న భూములలో ఉన్న మైనింగ్‌ను ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులదోపిడీ గురించి ముందు బయట పెట్టాలని ప్రశ్నించారు. మంత్రి రజని నాడు కన్నీళ్లు పెట్టి నేడు దళితులకు చెందిన వందల ఎకరాల భూములనులాక్కున్నారో చెప్పాలన్నారు. నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో 4వందల ఎకరాల భూములకు నీటి వసతి కల్పించామని చెప్పిన మీరు ఎందుకు ఆ భూములను ఎందుకు లాక్కున్నారని సూటిగా ప్రశ్నించారు. దళితులకు చెందిన 2వందల ఎకరాలకు మైనింగ్ లీజుల ద్వారా 5 వేలకోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. దళిత రైతులకు మాత్రం ఎకరాకు 7లక్షలు ఇస్తారా అని ప్రశ్నించారు. వేలకోట్ల రూపాయల సంపదమాత్రం ముఖ్యమంత్రి కుటుంబానికి, వారి అనుయాయులకు చెందలా అని ఆవేదన వ్యక్తంచేశారు. దళితుల భూములకు చెందిన మైనింగ్ భూముల నుంచి సంవత్సరానికి 50వేల కోట్ల రాబడి వస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులను బంధించి ఖనిజ సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తడవు బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు దోపిడీలు చేస్తుంటే కేసులు కూడా నమోదు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పేదల భూములు లాక్కున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యడవల్లిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ తక్షణమే నిలిపి వేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

క్రోని క్యాపిటలిజం గురించి మాట్లాడే అర్హత రాహుల్‌గాంధీకి లేదు. ఇలాంటి అక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయి. బిజేపి ప్రభుత్వం చేతల ప్రభుత్వం. ఇందుకు నిదర్శనమే అరుణాచలప్రదేశ్ నుంచి చైనీయులను నిలిపివేయడం.

- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి



# సవాళ్ల నుంచి విముక్తికే కఠిన చర్యలు

## బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో ప్రధాని మోదీ



అవినీతి, బంధుప్రీతి, శాంతిభద్రతల సవాళ్ల నుంచి భారత్‌ను విముక్తి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవడానికి బీజేపీ కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అన్నారు. బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఉద్దేశించి మోదీ హనుమంతుడు, బిజెపి మధ్య సమాంతరాలను చిత్రీకరించారు. పార్టీ నిస్వార్థ సేవ ఆదర్శాలను విశ్వసిస్తుందని నొక్కి చెప్పారు. స్వీయ సందేహాన్ని తొలగించిన తర్వాత హనుమంతుడు లాగా భారతదేశం తన సామర్థ్యాన్ని గ్రహించిందని ఆయన అన్నారు. "మనం హనుమంతుని మొత్తం జీవితాన్ని చూస్తే, అతను 'చేయగల' వైఖరిని కలిగి ఉన్నాడు, అది అతనికి పెద్ద విజయాలు సాధించడంలో సహాయపడింది" అని ప్రధాని మోదీ అన్నారు. హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమాన్ జయంతిని గురువారం జరుపుకుంటున్నారు. సామాజిక న్యాయం అనేది బిజెపికి విశ్వాసం కలిగించే అంశం అని నొక్కిచెప్పడానికి మోదీ, ఉచిత రేషన్ పథకం, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ చర్యలను ఉదహరించారు. ప్రతిపక్షాలు పెద్దగా ఆలోచించలేవని, చిన్నచిన్న లక్ష్యాలు పెట్టుకుని, చిన్నచిన్న విజయాలతోనే సంతృప్తి చెందుతున్నాయని ఆరోపించారు. పెద్ద కలలు కనాలని, ఇంకా పెద్ద లక్ష్యాలను సాధించాలని బీజేపీ విశ్వసిస్తోందని మోదీ అన్నారు. 2014 నుంచి పేదలను, వెనుకబడిన వారిని, అణగారిన వారిని అవమానిస్తున్నారని ఆరోపిస్తూ, "బాద్‌షాహీ" మనస్తత్వం ఉన్న వ్యక్తులను కూడా ప్రధాని తప్పుపట్టారు. ఆర్టికల్ 370 ఏదో ఒకరోజు చరిత్ర అవుతుందని ప్రతిపక్షాలు ఊహించలేదని, బిజెపి చేస్తున్న పనిని జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. "ఈరోజు వారు చాలా నిరాశకు గురయ్యారు, వారు 'మోదీ తేరీ కబర్ ఖుదేగీ' అని బహిరంగంగా చెప్పడం ప్రారంభించారు" అని ప్రధాని మోదీ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, సోషల్ మీడియాను మరింత మెరుగైన రీతిలో ఉపయోగించు కోవడంలో బిజెపి కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ప్రధాని ఉద్ఘాటించారు.

## గిరిజనుడి హత్యకేసులో 13 మందికి ఏడేళ్ల జైలు

ఐదేళ్ల క్రితం మానసిక స్థితి సరిగా లేని ఓ గిరిజనుడి మృతికి కారణమైన మాబ్ లించ్ కేసులో 13 మందికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కేరళలోని ప్రత్యేక కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. పాలక్కాడ్‌లోని మన్నార్‌కాడ్‌లోని ఎస్సీ, ఎస్టీ వేధింపుల ప్రత్యేక కోర్టు మంగళవారం నాడు 16 మంది నిందితుల్లో 14 మందిని నేరపూరిత నరహత్య, ఇతర అభియోగాల్లో దోషులుగా నిర్ధారించింది. నిందితుల్లో ఇద్దరిని నిర్దోషులుగా విడుదల చేసింది. మొదటి నిందితుడు ఎం. హుస్సేన్‌కు రూ. 1,05,000 జరిమానా కూడా విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. 12 మంది దోషులు కూడా ఒక్కొక్కరికి రూ.1,18,000 జరిమానా విధించింది. 16వ నిందితుడు వి.మునీర్‌కు మూడు నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. 27 ఏళ్ల మానసిక అస్థిరత, నిరుద్యోగ గిరిజన వ్యక్తి మధు, ఫిబ్రవరి 22, 2018 న పాలక్కాడ్‌లోని అట్టప్పాడిలోని ఒక దుకాణంలో కొన్ని ఆహార పదార్థాలను దొంగిలించాడనే ఆరోపణతో దాడి జరిగిన కొద్దిసేపటికే మరణించాడు. బుధవారం నాటి శిక్షపై మధు కుటుంబం అసంతృప్తి వ్యక్తం చేసి అప్పీలుకు వెళ్లాలని నిర్ణయించింది.

## గందరగోళం మధ్య రాజ్యసభ వాయిదా

అదానీ వ్యవహారంపై జేపీసీ విచారణ జరపాలని కోరుతూ విపక్ష సభ్యులు చేసిన గందరగోళంతో రాజ్యసభ గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. సభ ఆరంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు డిమాండ్ చేస్తూ, నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ సింగ్ అదానీ సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించగా జెపిసి విచారణకు ఆదేశించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆరోపించారు. మల్లికార్జున్ ఖర్గే, ప్రమోద్ తివారీ, కెసి వేణుగోపాల్ సహా ప్రతిపక్ష సభ్యుల నుంచి రూల్ 267 కింద తనకు ఆరు నోటీసులు అందాయని ధంఖర్ చెప్పారు. విపక్ష సభ్యులు ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేను మాట్లాడేందుకు అనుమతించాలని కోరారు. సభాపతి ఆయనను మాట్లాడేందుకు అనుమతించకపోవడంతో విపక్ష సభ్యులు తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ విదేశాల్లో చేసిన ప్రజాస్వామ్య వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని బిజెపి సభ్యులు డిమాం డ్ చేయడం ప్రారంభించారు. సభలో గందరగోళం నెలకొనడంతో చైర్మన్ రాజ్యసభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. మార్చి 13న ప్రారం భమైన పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు గురువారం చివరి రోజు, రెండో విడత సమావేశాలు ప్రారంభమయ్యాయి. నిరంతర అంతరాయాల కారణంగా సెషన్‌లో ఎటువంటి ముఖ్యమైన లావా దేవీలు జరగలేదు. ఆర్థిక బిల్లును లోక్‌సభలో గందరగోళం మధ్య తిరిగి పంపారు. సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించడంతో లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి.

# బండి సంజయ్ బెయిల్ పిటిషన్

## దాఖలుకు హైకోర్టు అనుమతి

బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. హనుమకొండ కోర్టు డాకెట్ ఆర్డర్‌ను సస్పెండ్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ సమయంలో పోలీసులు 41ఏ నోటీస్ ఇవ్వలేదని పేర్కొన్నారు. రిమాండ్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రతివాదులకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బండి సంజయ్‌పై ఉన్న ఆరోపణలు ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. పేపర్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాక లీకేజ్ ఎలా అవుతుందని అడిగింది. లోయర్ కోర్టులో ఉన్న బెయిల్ పిటిషన్‌పై గురువారం నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. బండి సంజయ్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతిచ్చింది.

# విపక్షాల త్రివర్ణ పతాక మార్చ్

- ప్రజాస్వామ్యంపై దాడికి నిరసనగా పాదయాత్ర
- పార్లమెంట్ హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నడక



ప్రజాస్వామ్యంపై పాలక పక్షం దాడులకు దిగుతోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు గురువారం పార్లమెంట్ హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు 'త్రివర్ణ పతాక మార్చ్' నిర్వహించాయి. జాతీయ జెండాను పట్టుకుని డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జెడి, శివసేన (యుబిటి), ఆప్, ఎన్‌సిపి వంటి భావసారూప్య ప్రతిపక్ష పార్టీల ఎంపీలు, కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలకు చెందిన ఎంపీలు పార్లమెంట్ హౌస్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలోని మార్చ్ ప్రారంభించే ముందు ప్రతిపక్ష ఎంపీలందరూ సమావేశమైన పార్లమెంట్ గేట్ నంబర్ 1 వద్ద సోనియా గాంధీ కూడా జాతీయ జెండాను పట్టుకున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగియగానే లోక్‌సభ వాయిదా పడిన తర్వాత స్పీకర్ ఇచ్చే సంప్రదాయ టీని కూడా ప్రతిపక్ష నేతలు బహిష్కరించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రతిపక్షాలు సమన్వయాన్ని ప్రదర్శిస్తున్నాయి. మార్చి 13 వ ప్రారంభమైనప్పటి నుంచి ఉమ్మడిగా నిరసనలు నిర్వహించాయి. అదానీ సమస్యపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణకు వారు ఐక్యంగా డిమాండ్ చేస్తున్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఈ అంశాన్ని లేవనెత్తారు, ఉభయ సభల్లోను కార్యక్రమాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూకేలో ప్రజాస్వామ్యంపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. 'మోదీ ఇంటిపేరు" వ్యాఖ్యపై 2019 క్రిమినల్ పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి, శిక్ష విధించిన తర్వాత లోక్‌సభ సభ్యునిగా అనర్హుడయ్యారు.

## సత్యేందర్ జైన్‌కు బెయిల్ నిరాకరణ

ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు గురువారం ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మనీలాండరింగ్ కేసులో బెయిలు మంజూరు చేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఆయనను 2022 మే నెలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. జైన్ దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఆయన పలుకుబడిగల వ్యక్తి అని, అందువల్ల ఆయన ఈ కేసులో సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని చెప్తూ, ఆయనకు బెయిలు మంజూరు చేసేందుకు నిరాకరించింది. ఈ కేసులో సహ నిందితులు వైభవ్ జైన్, అంకుశ్ జైన్‌లకు కూడా బెయిలును తిరస్కరించింది.

## రెపో రేటు యథాతథం

రెపో రేటులో మార్పులేదని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ద్రవ్యోల్బణం దాని సహన స్థాయి కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం కీలకమైన బెంచ్‌మార్క్ పాలసీ రేటును 6.5 శాతం వద్ద ఉంచాలని నిర్ణయించింది. మే 2022 నుంచి వరుసగా రేటు పెరుగుదల 250 బేసిస్ పాయింట్లకు పెరిగిన తర్వాత రేటు పెంపు పాజ్ చేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తమ పొరుగు దేశమైన పోలండ్‌లో పర్యటించారు. రష్యాతో యుద్ధంలో తమకు పోలండ్ తొలినుంచీ పూర్తిస్థాయి మద్దతు పలుకుతున్న నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు జెలెన్స్కీ తాజా పర్యటనను చేపట్టినట్లు తెలుస్తోంది.



# భారత్ వైఖరి భేష్!

## ఉక్రెయిన్‌పై రష్యా రాయబారి ప్రశంస



మాస్కో - ఉక్రెయిన్ సమస్యపై భారత్ నిష్పాక్షిక వైఖరిని స్వాగతించిన రష్యా, న్యూఢిల్లీ 'భాగస్వాములను ఎన్నుకోవడం' కోరుకోవడం లేదని తెలిపింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సార్వభౌమాధికార దేశాలుగా గుర్తించిన ఉక్రెయిన్ రిపబ్లిక్‌లోకి సైన్యాన్ని 'శాంతి పరిరక్షకులుగా పంపుతున్నట్లు ప్రకటించారు. ప్రతిస్పందనగా అమెరికా, ఇతర పాశ్చాత్య శక్తుల సమన్వయంతో వివిధ రష్యన్ ప్రభుత్వ సంస్థలపై వరుస ఆంక్షలు విధించిందని మాస్కో విమర్శించింది. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, రష్యా రాయబార కార్యాలయ ఛార్జ్ డి అఫైర్స్ రోమన్ బాబుష్కిన్, 'భారత స్వతంత్ర, నిష్పాక్షిక వైఖరిని స్వాగతిస్తున్నా'మని ప్రశంసల వర్షం కురిపించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశం ప్రతిచర్య స్పష్టంగా వ్యక్తీకరణకు గురైందని, ఉక్రెయిన్-రష్యన్ సరిహద్దులో అభివృద్ధి ప్రాంతంలో శాంతిభద్రతలను అణగదొక్కే అవకాశం ఉందని బాబుష్కిన్ పేర్కొన్నారు. భద్రతా మండలిలోని ఇతర దేశాలు చేసినట్లుగా రష్యాను ప్రత్యక్షంగా విమర్శించడం లేదా ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను ప్రస్తావించడం నుంచి భారతదేశం ఎంతో సంయమనంతో వ్యవహరించిందని ఆయన చెప్పారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశం స్వతంత్ర ప్రపంచ శక్తి కీలకపాత్ర పోషిస్తోందని బాబుష్కిన్ పేర్కొన్నారు. భారతదేశం విధానంలో సమతుల్యతతో ఉందని అన్నారు. రష్యా పాశ్చాత్య దేశాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నందున భారతదేశం ఇబ్బందుల్లో ఉందా అనే దాని గురించి రష్యా దౌత్యవేత్త, 'భారత్ భాగస్వాములను ఎన్నుకోవాలని మేము ఆశించడం లేదని అన్నారు. ప్రస్తుతం, యూరప్ పర్యటనలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇండో-పసిఫిక్, యురేషియాలో సంఘర్షణపై భిన్నమైన ప్రమాణాలను కలిగి ఉన్న న్యూఢిల్లీ గురించి పబ్లిక్ ఇంటరాక్షన్‌లలో అనేక ప్రశ్నలను ఎదుర్కోవలసి వచ్చింది. ఇండో-పసిఫిక్‌లో చైనా చర్యలకు, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక బలగాలకు మధ్య పొంతన లేదని ఆయన ప్రతిస్పందించారు. ఆంక్షలు రష్యాను దెబ్బతీస్తాయా అని అడిగిన ప్రశ్నకు, బాబూష్కిన్ ఆర్థిక వ్యవస్థకు హాని కలిగిస్తుందని అంగీకరించారు. ఆంక్షలు) అనివార్యంగా రష్యన్ ఆర్థిక వ్యవస్థ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరింత అస్థిరతను తెస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చైనాకు మాక్రాన్ వినతి



బీజింగ్ - ఉక్రెయిన్‌లో శాంతి కోసం బాధ్యతగా కృషిచేయవలసిందిగా చైనాకు తాను సూచిస్తానని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో బీజింగ్ ప్రభావాన్ని ఉపయోగించుకునేలా గురువారం చర్చల్లో చైనా అధ్యక్షుడు జి జిన్‌పిన్‌ని తన చైనా పర్యటన సందర్భంగా కోరాలని మాక్రాన్ యోచిస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు ముందుగా చెప్పారు. తమ ప్రతిపాదనకు చైనా ఆలోచనా సరళిలో పెద్ద మార్పును ఆ అధికారుల మాటల్లో ఎక్కడా ఆశాభావం కనిపించలేదు. బీజింగ్‌తో వ్యవహరించడంలో యూరోపియన్ ఐక్యత ప్రదర్శనలో మాక్రాన్‌తో పాటు యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ కూడా ఉన్నారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై మాస్కో దాడికి ముందు తమ ప్రభుత్వాలకు 'పరిమితులు లేని స్నేహం' ఉందని జి, పుతిన్ ప్రకటించారు. బీజింగ్ క్రెమ్లిన్‌ను విమర్శించడానికి నిరాకరించింది. కానీ తటస్థంగా కనిపించడానికి ప్రయత్నించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలకు పిలుపునిచ్చింది. చైనాలోని ఫ్రెంచ్ నివాసితులకు చేసిన ప్రసంగంలో ఉక్రెయిన్, ఇరాన్, ఉత్తర కొరియా సహా అంతర్జాతీయ సమస్యలపై శాంతి, స్థిరత్వం కోసం భాగస్వామ్య బాధ్యత వైపు చైనాను అంగీకరింపచేయడం, ఏదో ఒకవిధంగా నిమగ్నమవ్వడానికి ప్రయత్నిస్తానని మాక్రాన్ చెప్పారు.

### కింగ్ చార్లెస్ పట్టాభిషేకానికి బైడెన్ హాజరు కారు



లండన్ - వచ్చే నెల ఆరో తేదీన కింగ్ చార్లెస్ xxx, ఆయన భార్య క్వీన్ కన్సార్ట్ కెమిల్లా పట్టాభిషేకానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హాజరు కావడం లేదు. ఈ ఉత్సవానికి బైడెన్ భార్య, అమెరికా ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్ హాజరవుతతారని వైట్ హౌస్ వర్గాలు ప్రకటించాయి.

### కెనడాలో హిందూ ఆలయం ధ్వంసం

విండ్సర్ - కెనడాలో మరో దేవాలయం ధ్వంసానికి గురైంది. దేశంలోని హిందూ మతపరమైన స్థలాలపై దాడులకు సంబంధించిన మరో సంఘటనలో ఆలయ ఆవరణలో భారతదేశ వ్యతిరేక గ్రాఫిటీని చిత్రించారు. హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, అంటారియో ప్రావిన్స్‌లోని విండ్సర్ పట్టణంలోని శ్రీ స్వామినారాయణ మందిర్ కెనడాలో తాజా విధ్వంసానికి లక్ష్యంగా మారింది. భవనం వెలుపలి గోడపై నల్లరంగుతో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు రాశారని నివేదిక పేర్కొంది. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను చూపిస్తున్న వీడియో పోలీసులకు లభించింది. వీడియోలో, ఒక అనుమానితుడు గోడకు పెయింటింగ్ వేస్తుండగా, మరొకరు కాలిబాట వైపు చూస్తున్నాడు.

### ఐరాస స్టాటిస్టికల్ కమిషన్‌కు భారత్ ఎన్నిక

ఐక్యరాజ్యసమితి - ఐక్యరాజ్యసమితి స్టాటిస్టికల్ కమిషన్‌కు భారత్ అత్యధిక మెజారిటీతో ఎన్నికైంది. రెండు దశాబ్దాల విరామం తర్వాత 'పోటీ' ఎన్నికల్లో ప్రపంచ సంస్థ అత్యున్నత గణాంక సంస్థలో తిరిగి స్థానం సంపాదించింది. ఎన్నికల్లో రహస్య-బ్యాలెట్ ఓటింగ్ అసంకల్పిత రౌండ్ల తర్వాత లాట్ల డ్రా ద్వారా ఆసియా పసిఫిక్ స్టేట్స్ విభాగంలోని ఇతర సీటు కోసం దక్షిణ కొరియా చైనాపై విజయం సాధించింది. భారతదేశం యు.ఎన్ ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ (ఈసీఓఎస్‌సీఓ) ద్వారా యు.ఎన్. స్టాటిస్టికల్ కమిషన్, నార్కోటిక్ డ్రగ్స్ కమిషన్, హెచ్ఐవి/ఎయిడ్స్ (యు.ఎన్. ఎయిడ్స్)పై ఉమ్మడి యు.ఎన్. ప్రోగ్రామ్ కోఆర్డినేటింగ్ బోర్డ్ సభ్యునిగా ఎన్నికైంది. ఆర్గాన్ యు.ఎన్. ఆర్థిక, సామాజిక, పర్యావరణ సమస్యలపై దృష్టి సారించింది.

### నలుగురు పిల్లలు నరికివేత: డేకేర్‌లో ఘాతుకం

బ్లూమెనౌ- దక్షిణ బ్రెజిల్‌లోని డేకేర్‌పై బుధవారం గొడ్డలితో దాడి చేసి ఒకవ్యక్తి నలుగురు పిల్లలను చంపి ఐదుగురిని గాయపరిచాడని పోలీసులు తెలిపారు. పిల్లల రక్షణ కోసం ఉపాధ్యాయులు రావడంతో 25 ఏళ్ల యువకుడు పారిపోయాడని, ఆ తర్వాత తనకు తాను పోలీసుగా చెప్పుకున్నాడని సెక్యూరిటీ చీఫ్ మార్సియో అల్బెర్టో ఫిలిప్పి విలేకరులతో అన్నారు. నాలుగేళ్లున్న ఇద్దరు,, ఐదేళ్ల వయసున్న ఒక మగపిల్లవాడు ఏడేళ్ల వయసున్న అమ్మాయి చనిపోయారని పోలీసులు తెలిపారు.

### కాక్‌పిట్‌లో తాచుపాము: విమానం అత్యవసర ల్యాండింగ్

జోహన్నెస్‌బర్గ్ - విమానం మధ్యలో ? కాక్‌పిట్‌లో అత్యంత విషపూరితమైన కేప్ కోబ్రా కనిపించడంతో పైలట్ అప్రమత్తుడై విమానాన్ని సురక్షితంగా అత్యవసర ల్యాండింగ్ చేశాడు. ఈ చర్యతో దక్షిణాఫ్రికా పైలట్ రుడాల్ఫ్ ఎరాస్మస్‌ను అధికారులు ప్రశంసించారట్‌లో ఉన్న పాము ఆకస్మాత్తుగా సీటు కిందకు జారిపడడంతో పైలట్ సురక్షితంగా మిగిలాడు. అతను సోమవారం ఉదయం వోర్సెస్టర్ నుంచి నెల్‌ప్రూట్‌కు నలుగురు ప్రయాణీకులతో చిన్న విమానాన్ని నడుపుతున్నాడు.

## అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా-దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రిక్తతలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉ.కొరియా స్పందించింది. ఈ మేరకు అక్కడి మీడియా సంస్థ కేసీఎన్ఏ కథనాన్ని ప్రచురించింది. 'ఉ.కొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు.. కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామాగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది' అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యూఎస్, ద.కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ట్విట్టర్‌కు పోటీగా ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా సరికొత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు రూపునిస్తున్నది. ఇందుకు ఒక యాప్ అందుబాటులోకి తెచ్చేందుకు మెటా సిద్ధమైంది. ఈ మైక్రోబ్లాగింగ్ వేదిక వివరాలపై మెటా పూర్తి క్లారిటీ ఇవ్వలేదు.

# కొత్తకొత్తగా...

## వాట్సాప్‌లో న్యూ ఫీచర్స్ వచ్చేస్తున్నాయ్..

వాట్సాప్‌లో ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు వస్తుంటాయి. అలాగే త్వరలో రాబోతున్నాయి అంటూ ఓ జాబితా కూడా తెలుస్తూ ఉంటుంది. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రచారంలో ఉండి, త్వరలో అందుబాటులోకి వస్తాయంటున్న ఆరు ఆసక్తికర వాట్సాప్ ఫీచర్ల గురించి చూద్దాం!

వాట్సాప్‌లో చాలా మార్పులు జరుగుతున్నా.. అటాచ్‌మెంట్ సెక్షన్ మాత్రంలో పెద్దగా మార్పులు జరగడం లేదు. అయితే కొత్త వెర్షన్ (వి2.23.6.17)లో అటాచ్‌మెంట్ పాప్ అప్ స్టైల్‌ను పూర్తిగా మార్చేస్తున్నారు. మొబైల్‌లో నోటిఫికేషన్ ప్యానల్ తరహాలో ఐకాన్స్ మాదిరిగా ఉండబోతోంది.

వాట్సాప్‌లో ఓ వ్యక్తి పేరుతో సెర్చ్ చేస్తే.. అతడు సభ్యుడిగా ఉన్న గ్రూప్‌ల వివరాలు కూడా వస్తే.. బాగుంటుంది కదా! త్వరలోనే ఈ ఫీచర్‌ను మీరు చూడబోతున్నారు. బీటా వెర్షన్ వాట్సాప్‌లో ఈ మేరకు మార్పులు చేశారు. Groups in common పేరుతో ఈ ఫీచర్ అందుబాటులోకి రానుంది.

వాట్సాప్ గ్రూపులో ఎవరు కావాలంటే వారు జాయిన్ అవ్వొచ్చు. ఆ గ్రూప్ ఇన్వైట్ లింక్ ఉంటే దాన్ని క్లిక్ చేసి గ్రూపులో చేరిపోవచ్చు. అయితే త్వరలో ఇది కుదరదు. ఎందుకంటే త్వరలో గ్రూపులో ఎవరైనా చేరాలంటే అడ్మిన్ ఓకే చేయాల్సిందే. గ్రూప్ ఇన్ఫోలోకి వెళ్తే అక్కడ Pending participants అనే ఆప్షన్ ఉంటుంది. అక్కడ కొత్త రిక్వెస్ట్‌లను చూడొచ్చు. వాట్సాప్ గ్రూప్‌లో ఇతరుల ఛాటింగ్ దగ్గర ఆ వ్యక్తి పేరు వస్తుంది. అదే ఆ వ్యక్తి నంబర్ మీ మొబైల్‌లో లేకపోతే నంబరు వస్తుంది. అయితే దీని వల్ల ఆ మెసేజ్ చేసింది ఎవరు అని గుర్తించడం అంత ఈజీ కాదు. అయితే త్వరలో నంబర్ బదులు పేరు కనిపిస్తుంది. అంటే ఆ యూజర్ వాట్సాప్‌లో పెట్టుకున్న పేరు మీకు వస్తుందన్నమాట. వాట్సాప్ గ్రూప్ ఇప్పటివరకు మెసేజ్‌లకు ఎక్స్పైరీ చూసి ఉంటారు. త్వరలో వాట్సాప్ గ్రూప్‌కే ఎక్స్పైరీ చూస్తారు. ఏదైనా అవసరం కోసం కొన్ని రోజులు తాత్కాలికంగా గ్రూప్‌ను క్రియేట్ చేసుకునేలా ఓ ఆప్షన్ తీసుకొస్తున్నారు. అంటే గ్రూప్ క్రియేట్ చేసినప్పుడు ఆ గ్రూప్ ఎన్ని రోజులు ఉండాలి అనే ఆప్షన్ అడుగుతారు. అక్కడ మనం ఇచ్చే సమయం బట్టి ఆ గ్రూప్ లైవ్‌లో ఉంటుంది. మీ కాంటాక్ట్స్‌లో లేని నంబర్ నుంచి మీకు కాల్స్ వస్తే.. ఆ కాల్ మ్యూట్ అవ్వడం లేదంటే బ్లాక్ చేయడం లాంటివి చేయొచ్చు. చాలా మొబైల్స్‌లో ఉన్న ఈ ఫీచర్‌ను త్వరలో వాట్సాప్‌లోకి తీసుకొస్తారు. అంటే అన్‌నోన్ నంబర్ నుంచి కాల్ వస్తే.. ఆ కాల్ మ్యూట్‌లోకి వెళ్లిపోతుంది. కాల్స్ లిస్ట్‌లోకి వెళ్లి అలాంటి కాల్స్ ఏం వచ్చాయి అనేది తర్వాత చూడొచ్చు.

న్యూ అప్‌డేట్



### ఏఐ టూల్స్‌పై గూగుల్ సీఈవో కీలక వ్యాఖ్యలు

చాట్‌జీపీటీ, బార్డ్ వంటి ఏఐ టూల్స్‌తో ప్రోగ్రామింగ్ ఎక్కువమందికి చేరువవుతుందని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ఉద్యోగాలు కోల్పోతామా అనే ప్రశ్నకు పిచాయ్ స్పందిస్తూ ఏ టెక్నాలజీనైనా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏఐని పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవాలని, ఈ దిశగా నిర్దిష్ట రంగాల్లో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన వ్యాఖ్యానించారు. న్యూయార్క్ టైమ్స్ పాడ్‌కాస్ట్ సందర్భంగా పిచాయ్ ఏఐ టూల్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్‌తో ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయనే ఆందోళన, చాట్ జీపీటీ, బార్డ్ వంటి ఏఐ టూల్స్ ప్రయోజనాలు ఆయన వివరించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు చేపట్టే ప్రోగ్రామింగ్ ప్రక్రియ ఏఐ టూల్స్‌తో మరింత మెరుగవుతుందని, రాబోయే రోజుల్లో ప్రోగ్రామింగ్ సరళంగా మారుతుందని చెప్పుకొచ్చారు.

సమాచారం

# అడ్వాన్స్‌డ్ చాట్‌జీపీటీతో ముప్పు.. ముందుకెళ్లొద్దంటున్న మస్క్..




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ రంగంలో సంచలనం.. మానవుడిని పోలిన రోబో సేవలు అందుబాటులోకి వచ్చాయి. కొన్ని అంశాల్లో కృత్రిమ మేధ ఆసక్తికరం.. అద్భుతమైన ఫలితాలిస్తున్నది. అదే స్థాయిలో ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికే ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ వంటి టూల్స్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరింత అభివృద్ధి చెందితే.. టెక్నాలజీ రంగంలో ఉద్యోగాలకు.. సమీప భవిష్యత్‌లో మానవాళి ఉనికికే ప్రమాదకరంగా మారుతుందన్న వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో టెక్ దిగ్గజ సంస్థల అధినేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థల అభివృద్ధిని నిలిపేయ వలిసిన అవసరం ఉందని ట్విట్టర్ అండ్ టెస్లా సీఈవో ఎలన్‌మస్క్, ఆపిల్ కో-ఫౌండర్ స్టీవ్ వోజ్నియా సహా 1000 మందికిపైగా టెక్ నిపుణులు కోరారు. ఈ మేరకు ఓ లేఖ మీడియాకు విడుదల చేశారు. ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ తరఫున 'పాజ్ జియాంట్ ఏఐ ఎక్స్‌పరిమెంట్స్' అనే టైటిల్ కింద లేఖ విడుదల చేయడం గమనార్హం. సెర్చింజన్ గూగుల్‌కు పోటీగా స్టార్టప్ సంస్థ ఓపెన్ ఏఐ తీసుకొచ్చిన 'చాట్ జీపీటీ' చాట్ బోట్ పాపులర్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా జీపీటీ-4 పేరుతో మరింత అడ్వాన్స్‌డ్ చాట్ జీపీటీ వ్యవస్థను పరిచయం చేసింది. చాట్ జీపీటీకి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్న ప్రముఖులతోపాటు ఓపెన్ ఏఐ ప్రత్యర్థి సంస్థల ప్రతినిధులు కూడా నిరసన గళం వినిపిస్తున్నారు. తొలినాళ్లలో ఓపెన్ ఏఐకి నిధులు సమకూర్చిన వారిలో ఎలన్‌మస్క్ ఒకరు. ఇప్పుడు ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ సంస్థకు మస్క్ నిధులు సమకూరుస్తూ ఉండటం ఆసక్తికర పరిణామం. అంతే కాదు.. విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లాలోనూ తమ ఎలక్ట్రిక్ కార్ల కోసం స్పెషల్ ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేస్తుండటం గమనించ దగ్గ పరిణామం. మానవ మేధస్సుతో పోటీ పడేలా జీపీటీ-4 వంటి ఏఐ ఆధారిత వ్యవస్థలు అభివృద్ధి చేయడం వల్ల సమాజానికి, మానవాళి ఉనికికి తీవ్ర ముప్పు తలపెట్టడమే అవుతుందని ఆ లేఖలో టెక్ దిగ్గజాలు పేర్కొన్నారు. ఏదైనా ప్రతికూల ప్రభావం ముంచుకొచ్చినప్పుడు దాన్ని నియంత్రించగలమన్న నమ్మకం కుదిరిన తర్వాతే శక్తివంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థల అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని హితవు చెప్పారు. జీపీటీ-4 వ్యవస్థ కంటే అత్యాధునిక, శక్తిమంతమైన ఏఐ వ్యవస్థల అభివృద్ధిని తక్షణం నిలిపేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత కంపెనీలు ఆ పని చేయకుంటే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని, ఆ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



కీరవాణి పద్మశ్రీ అందుకోవడంతో రాజమౌళి సంతోషం వ్యక్తం చేశాడు. పెద్దన్నను చూస్తుంటే గర్వంగా ఉందంటూ కీరవాణితో కలిసి దిగిన ఫోటోను ట్విట్టర్‌లో షేర్ చేశాడు. ఇక ఈ ఫోటోపై పలువురు నెటిజన్‌లు స్పందిస్తూ ఈ ఫోటోలో ఇద్దరూ పద్మ అవార్డు గ్రహీతలున్నారని కామెంట్స్ చేస్తున్నారు.



2

వార్ 2' చిత్రంలో హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ నటించబోతున్నట్లు సమాచారం. హృతిక్‌తో ఢీ అంటే ఢీ అనే విధంగా ఎన్టీఆర్ క్యారెక్టర్ ఉంటుందట.



## సినిమాలపై ప్రేమతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది

బాలీవుడ్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను మీడియాకు వెల్లడించి పంచలనం సృష్టించింది ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా. తాజాగా ఆమె తల్లి మధు చోప్రా ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రియాంక ఇంత పెద్ద నటిగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో కష్టాలు పడిందన్నారు. "కొన్ని సినిమాల్లో ఇబ్బందికర సన్నివేశాలు చేయడానికి ప్రియాంక నిరాకరించడంతో చాలా పెద్ద ప్రాజెక్ట్‌ల్లో అవకాశాలు కోల్పోయింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా యాక్టింగ్‌నే కొనసాగించాలని ఆమెను మేము ఒత్తిడి చేయలేదు. తనకు నచ్చినట్లు ఉండమని చెప్పాం. అలాగే ఎప్పుడైనా యాక్టింగ్ వద్దనిపిస్తే మరో రంగాన్ని ఎంచుకోమని కూడా సలహా ఇచ్చాం. లేదంటే తన చదువునైనా కొనసాగించమని సూచించాం. యాక్టింగ్ కాకుండా ఇలా చాలా అవకాశాలు ఉన్నాయని ఆమెకు చెప్పే వాళ్లం. కానీ, ఆమెకు సినిమాలపై ఉన్న ప్రేమతో అన్ని ఇబ్బందులను ఎదుర్కొని ఇప్పుడు ఈ స్థాయి నటిగా గుర్తింపు తెచ్చుకుంది" అని మధు చోప్రా తెలిపారు.



## ఆసక్తి రేకెత్తిస్తున్న పుష్ప-2 గ్లింప్స్

అల్లు అర్జున్ హీరోగా నటించిన 'పుష్ప' తొలి భాగం క్రేజ్‌తో ద్వితీయ చిత్రం 'పుష్ప 2' కోసం సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న నాయికగా నటిస్తున్నది. 'వేర్ ఈజ్ పుష్ప', 'హంట్ బిఫోర్ రూల్' అంటూ తాజాగా ఈ సినిమా నుంచి అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ విడుదల చేశారు. ఈ నెల 7వ తేదీన ఈ గ్లింప్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'తిరుపతి జైలు నుంచి బుల్లెట్ గాయాలతో తప్పించుకున్న పుష్ప, అతను ఎక్కడ..' అంటూ టీవీ బ్రేకింగ్ న్యూస్ గ్లింప్స్‌లో వినిపించింది. పోలీస్ డౌన్ డౌన్ అంటూ నిరసనలు చేస్తున్న దృశ్యాలూ చూపించారు. పుష్ప ఎక్కడ అంటూ సాగిన ఈ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ ఆసక్తిరేపింది. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ జరుపుకుంటున్నది.

# క్రీడలు

TATA IPL ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## శుభ్‌మన్ గిల్‌కు అత్యుత్తమ ర్యాంకింగ్

శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో అత్యుత్తమ వన్డే ర్యాంకింగ్ సాధించాడు. బుధవారం ఐసీసీ విడుదల చేసిన తాజా వన్డే ర్యాంకింగ్‌లో గిల్ నాలుగో ర్యాంక్‌లో నిలిచాడు. గిల్‌తోపాటు కోహ్లి, రోహిత్ మాత్రమే టాప్‌టెన్‌లో చోటు దక్కించుకున్నారు. కోహ్లి ఏడో ర్యాంక్, రోహిత్ ఎనిమిదో ర్యాంక్ పొందారు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్‌లో మహ్మద్ సిరాజ్ ఒక్కడే టాప్‌టెన్‌లో నిలిచి మూడో ర్యాం క్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హాజిల్‌వుడ్, కివీస్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ అతనికంటే ముందున్నారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

లఖ్‌నవూ x హైదరాబాద్
(లఖ్‌నవూ, రా.7.30)

# భారత్‌కు గాయాల కష్టాలు




భారత్‌కు గాయాల కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. కీలక టోర్నీలు ముందుండగా జట్టులో ఒకరితర్వాత ఒకరు గాయాలపాలవుతూ టీంకు దూరమవుతున్నారు. వికెట్ కీపర్ రిషభ్ పంత్, పేసర్ జస్ప్రీత్ బుమ్రాలు దూరమైన భారత జట్టుకు ఇప్పుడు మరో షాక్ తాకింది. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ కూడా ఐదు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. గతేడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత స్వదేశంలో శ్రీలంక, న్యూజీలాండ్‌లతో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్ లకు దూరంగా ఉన్నాడు. అయితే బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా తొలి టెస్టుకు దూరమైన అతడిని రెండో టెస్టుకు హడావిడిగా తీసుకొచ్చి ఆడించింది బీసీసీఐ. ఢిల్లీ, ఇండోర్‌లలో ఆడిన అయ్యర్.. అహ్మదాబాద్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు రాలేదు. అప్పుడు అయ్యర్ గాయానికి శస్త్రచికిత్స అవసరమని ఎన్సీఏ వైద్యులు తేల్చారు. లేకుంటే గాయం తిరగబెట్టే ఛాన్స్ ఉందని.. అలా అయితే అయ్యర్ అక్టోబర్‌లో జరుగబోయే వన్డే వరల్డ్ కప్‌లో కూడా ఆడే ఛాన్స్ ఉండదని హెచ్చరించారు. మొదట్లో గాయాన్ని లెక్కచేయని అయ్యర్.. తొలుత ఐపీఎల్‌లో ఆడతాడని వార్తలు వచ్చినా ఇప్పుడు మాత్రం ఆపరేషన్ కు సిద్ధమైనట్టు బోర్డు వర్గాల ద్వారా తెలుస్తున్నది. బీసీసీఐ ప్రతినిధి ఒకరు పీటీఐకి తెలిపిన వివరాల ప్రకారం.. 'అవును.. అయ్యర్ వెన్ను గాయానికి శస్త్ర చికిత్స తప్పనసరి. సర్జరీ కోసం అతడు త్వరలోనే విదేశాల (యూకే)కు వెళ్తాడు. సర్జరీ ముగిశాక కూడా అతడు కనీసం ఐదు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సిందే..' అని తెలిపాడు. అయ్యర్ సర్జరీ కేకేఆర్‌తో పాటు భారత్‌కు ప్రతికూలమే. ఈ ఏడాది జూన్‌లో భారత జట్టు లండన్ లోని 'ది ఓవల్' వేదికగా ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ ఆడనుంది. ఐదు నెలల పాటు అయ్యర్ క్రికెట్ కు దూరంగా ఉండనున్న నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడటం కూడా కష్టమే. పంత్, బుమ్రా, ప్రసిధ్ కృష్ణ కూడా డబ్ల్యూటీసీ నుంచి తప్పుకోగా, ఇప్పుడు అయ్యర్ కూడా నిష్క్రమించడం భారత్ కష్టాలను రెట్టింపు చేసింది.

